# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 17 ఫిబ్రవరి 2025 : పేజీలు 8


## విద్యుత్‌లో-వోల్టేజ్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**-రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి,రూరల్, మేజర్ న్యూస్:** రాయచోటి పట్టణంలో విద్యుత్‌లో వోల్టేజ్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి పట్టణం లోని తిరుపతి నాయుడు కాలనీలో నూతన ట్రాన్స్ఫార్మర్ ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూరాయచోటి పట్టణంలో గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ అధికారులు పనిచేయాలన్నారు. పట్టణంలో లోఓల్టేజ్ విద్యుత్ సమస్య ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఈ

మిగతా 2లో



## చమర్తి ఆధ్వర్యంలో గుండ్లూరులో అభివృద్ధికి బాటలు

**-సి.సి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**

**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తూ,పట్టణాలతో సమానంగా గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. ఇందులో భాగంగా రాజంపేట మండలం,గుండ్లూరు గ్రామపంచాయతీ నందు పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు సి.సి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పల్లెను అభివృద్ధి దిశగా,నడిపించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో

మిగతా 2లో



## పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నకిలీ స్టాంపులకు నకళ్లు








పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒరిజినల్ రిజిస్ట్రేషన్లకు సంబంధించిన నకలు(డాక్యుమెంట్) రికార్డులతో పాటు నకిలీ స్టాంపుల రికార్డులు కూడా ఉన్నాయి. ఇవి పంటలో కలుపు మొక్కల్లెక్క నకలు రికార్డులతో కలిసి దాదాపు 20 ఏళ్లుగా కాపురం చేస్తున్నాయి. ఈ అవభానభారం తట్టుకోలేక నకలు రికార్డులు శిథిలావస్థలోకి వెళ్లిపోతుంటే నకిలీ రికార్డులు మాత్రం తమకు దక్కిన గౌరవానికి ఉబ్బితబ్బిబ్బయి తళతళలాడి పోతున్నాయి.

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** నకిలీ స్టాంపుల కుంభకోణంలో కటకటాలు లెక్కించాల్సిన రెవెన్యూ రిటైర్డ్ ఉద్యోగిని సీబీఐ అధికారులు అప్పటి సీఎం రెకమెండేషనుతో వదిలేసి వాలంటరీ రిటైర్మెంట్ ఇప్పించారు. అలాకాకుండా అరెస్టు చేసి విచారించి ఉంటే రాజంపేట రెవెన్యూ విభాగం ఈ రోజు ఇన్ని తలనొప్పులు ఎదుర్కొనేది కాదు. తాళ్లపాక రెవెన్యూ రికార్డులను నకిలీ స్టాంపులకు అనుగుణంగా రాసుకుని ఒరిజినల్ రికార్డులు సీసీఎల్ఏ కూడా లేకుండా చేయడం, ఏపీఐఐసీ పేరిట పేపర్లపై బోగస్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ పుట్టించి ఆ అధికారులతోనే నచ్చిన స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవడం, ఆస్తిని టీటీడీ

మిగతా 2లో

**ఒంటిమిట్ట రెవెన్యూ లీలల పార్ట్-1**

## పేదసాదలపైనే “పవర్”

- -కెపాసిటీ చూసి పెత్తనం చెలాయిస్తున్న ఒంటిమిట్ట తహసీల్దారు
- -రైతుపై రెవెన్యూ అధికారుల జులుం,,,
- -టిడిపి కార్యకర్తలు టార్గెట్ గా ప్రతాపం
- -గతంలో లేని నిబంధనలు
- -నేడు కాసుల కక్కుర్తితో పంట నాశనం,,,
- -ఇప్పుడు సీజ్ చేశారు,, మరి అప్పుడు నిద్ర పోతున్నారా?
- -రైతులంటే చిన్న చూపా?
- -ఒంటిమిట్ట రెవెన్యూ లీలలపై పలువురు విస్మయం

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట తహసీల్దారు బల్సినోళ్ల విషయంలో ఒకలా, బక్కచిక్కినోళ్ల విషయంలో మరొకలా నడుచుకుంటున్నారు. పేదసాదలకు న్యాయం చేయడానికి తన




అధికారాన్ని ఉపయోగించాల్సిన ఆమె వాళ్లకు అన్యాయం చేయడానికి ఉపయోగించడం చూసి మండల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. సజావుగా సాగుతున్న సేద్యాన్ని సంకనాకించే ఉద్దేశంతో బోరు పక్కన బోరు వేసినా నోరు మెదపడం లేదుగానీ పంటను కాపాడుకోవడానికి బోరుకు దగ్గర్లో బోరు వేసుకున్నోళ్లకు మాత్రం సినిమా చూపిస్తోంది. సాయంత్రానికి తట్టాబుట్టా సర్దుకునే చిన్నచిన్న వస్తువులు అమ్ముకునేవాళ్ల మీద పడి వాళ్ల సామాగ్రి ధ్వంసం చేస్తోందిగానీ

మిగతా 2లో





## స్మశాన స్థలాన్ని కబ్జాచేసిన సిపిఐ నాయకులు

**-శవాన్ని ఖననం చేసేందుకు వెళ్లిన గ్రామస్తులపై సిపిఐ నాయకులు దాడి- ఇరువురికి గాయాలు.**

**-రోడ్డుపై కంప రాళ్లు పెట్టి ప్రధాన రహదారిపై గ్రామస్థుల ఆందోళన.**

**బద్వేల్, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని స్థలాలు రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా కోట్ల రూపాయలు విలువ పెరగడంతో అంతేకాకుండా చుట్టుపక్కల డీకేటి భూములు ఉండటం వల్ల ఎక్కడపడితే అక్కడ ఇష్టానుసారంగా గత రెవెన్యూ అధికారుల అండదండలతో ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురయ్యాయి అధికారుల నిర్లక్ష్యము లేక మామూళ్లకి లొంగీ ఏకంగా గ్రామానికి సంబంధించిన స్మశానాన్ని సిపిఐ నాయకులు కబ్జాచేసిన రెవిన్యూ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు అని పలువురు విమర్శిస్తున్నారు. వివరాల్లోకి వెళితే భాకరాపేట గ్రామ పరిధిలో శుక్రవారం ఓ వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడంతో బంధువులు ఖననం చేసేందుకు స్మశానం దగ్గరికి వెళ్ళగా ఈ స్థలము స్మశానానికి సంబంధించినది కాదని సిపిఐ నాయకులు అడ్డుకోవడంతో చనిపోయిన వ్యక్తి బంధువులు సిపిఐ నాయకుల ఇరువురు ఘర్షణ పడడంతో పలువురికి గాయాలయ్యాయి గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు ఈ స్థలం మా పూర్వీకుల నుంచిశ్మశానం వాడుకుంటున్నామని మీరు ఆక్రమించి స్థలం మాది అని చెప్పడం తో గ్రామస్థులు ఆ స్థలంలో శవాన్ని ఖననం చేయాలని పట్టుబట్టారు.

మిగతా 2లో

సూర్య

సోమవారం
17 ఫిబ్రవరి 2025

## పార్టీ కోసం కష్టపడితే పట్టించుకునేవారేరి

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:**తంబళ్లపల్లె మండలం లో తెలుగు దేశం పార్టీ కోసం కష్టపడి వైకాపా నాయకుల దౌర్జన్యాలు, కేసులు ఎదుర్కొన్నామని నేడు పార్టీ అధికారం లోకి వచ్చినా మమ్మలను పట్టించుకోలేదని తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాంజనేయులు, పురుషోత్తంలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్ కేటాయించినా ఎన్నికల సమయంలో వైకాపా నాయకులు పెట్టిన కేసులు, దౌర్జన్యాలకు గురై తీవ్రంగా నష్టపోయి రిక్త హస్తాలతో మిగిలామని అయినా టిడిపి అభ్యర్థి గెలుపు కోసం కష్టపడ్డామని నేడు తంబళ్లపల్లెలో మాకు కనీస గౌరవం లేకపోవడం పై మీ దృష్టికి తెస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి లోకేష్, పార్టీ అధ్యక్షుడు పల్లాశ్రీనివాస్ రావు కు ఫ్యాక్స్ ద్వారా ఫిర్యాదు పంపుతున్నట్లు తెలిపారు.

## విద్యుత్‌లో-వోల్టేజ్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**(మొదటి పేజీ తరువాయి)**సమస్యను వెంటనే పరిష్కరించి గృహ వినియోగదారులకునాణ్యమైన విద్యుత్ అందించాలని విద్యుత్ శాఖ అధికారులకు గట్టి ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలో ఎక్కడ కూడా లోఓల్టేజ్ -విద్యుత్ సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.

## 18న శ్రీనిత్యపూజ స్వామి తలనీలాల వేలం పాట

**సిద్ధవటం మేజర్ న్యూస్:**కడప జిల్లా సిద్ధవటం మండలం వంతాటి పల్లి గ్రామం లంకమల అడవుల్లో వెలసిన శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం సంబంధించిన మహాశివరాత్రి సందర్భంగా (25.02.2025 నుండి 27.02.2025 వరకు అనగా 3 రోజులకు గాను)భక్తాదులచ్చే సమర్పించే తలనీలాలు వేలం పాట ఈ నెల 18వ తేదీ మంగళ వారం ఉదయం 11:00 గంటలకు సిద్ధవటం శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని కార్యనిర్వాహణాధికారి మోహన్ రెడ్డి తెలియజేశారు.ఈ వేలం పాటలో పాల్గొనదలచినవారు తలనీలలా కు లక్ష రూపాయలు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు పాట ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుడు పూర్తి మొత్తం చెల్లించి అచ్చు (డిపాజిట్ తో కలిపి) రశీదు పొందాలన్నారు. మిగిలిన షరతులు వేలం పాట సమయం లో తెలియజేస్తాము అని తెలిపారు.

## 18న బీసీ రుణాలకు ఇంటర్వ్యూలు

**రామాపురం మేజర్ న్యూస్:**ఇటీవల బీసీ కులాల ఋణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 18న ఉదయం 10 గంటలకు రామాపురం ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయినీ ఎంపీడీవో జాషువా తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆధార్ కార్డు రేషన్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం విద్యార్హత సర్టిఫికెట్లు ఒరిజినల్ తీసుకొని హాజరుకావాలని అన్నారు.

## చమర్తి ఆధ్వర్యంలో గుండ్లూరు అభివృద్ధికి బాటలు



**(మొదటి పేజీ తరువాయి)**పనిచేస్తుందని, ఇప్పటికే కోట్లాది రూపాయలతో గ్రామాలలో రోడ్లనిర్మాణం కొనసాగుతుందని, ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఒక్కరికి మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని,అలాగే రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి పల్లెను అభివృద్ధి చేసేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేసి నిధులను రాబడతానని,అందరి కృషితో సహకారంతో రాజంపేటన అభివృద్ధి దిశగా నడిపిస్తానని ఆయన తెలియజేశారు. అంతకుముందు గ్రామంలో పర్యటించిన ఆయనకు గ్రామస్తులు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్య నాయుడు,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్,పోలి చెరువు సంఘం చైర్మన్ నాగేశ్వర్ నాయుడు,నందలూరు మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, రాజంపేట క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు,మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు,కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,సంగరాజు వెంకటరమణ రాజు,పార్లమెంట్ తెలుగుయువత అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు,బండారు రెడ్డి శేఖర్ గౌడ్,యువ నాయకులు తేజాల ఆనంద్,జూటూరు చిన్ని కృష్ణ యాదవ్, బొత్తా వెంకట నరసయ్య,కూన శివప్రసాద్,సాయిరాం చంద్ర, ఆకుల రవికుమార్, చాపల హరితేజ, సయ్యద్ ఘని,షేక్ అబ్దుల్లా,షేక్ షాజిద్, సురేష్ రాజు, వినోద్ కుమార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.





## స్మశాన స్థలాన్ని కబ్జాచేసిన సిపిఐ నాయకులు..!

**(మొదటి పేజీ తరువాయి)**గతంలో వారు పోరంబోకు స్థలము ఆక్రమిస్తామని మాకు చెప్పి మీకు గ్రామానికి సంబంధించిన స్మశాన వాటికలో ఆక్రమించమని చెప్పడంలో గ్రామ ప్రజలు పట్టించుకోలేదని రాను రాను ఏకంగా స్మశానానికి సంబంధించిన స్థలంలో గుడిసెలు వేసి ఆక్రమించుకున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. శవంతో పాటు అక్కడే కూర్చున్న గ్రామస్తులు స్మశాన స్థలంలో అక్రమాలనుతొలగించాలని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. అక్రమంగా సిపిఐ నాయకులు వేసిన గుడిసెల వద్దకి గ్రామస్తులు చేరుకుని అక్కడ ఉన్న గుడిసెలను తొలగించేందుకు యత్నించడంతో ఇరు వర్గాల మధ్య ఉద్రిక్తత నెలకొంది .రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతోనే స్మశాన స్థలాన్ని కబ్జాలు చేస్తున్నారంటూ గ్రామస్తులు. బద్వేలు - కడప రహదారిపై కంపవేసి నిరసన చేపట్టిరోడ్డుపై బైఠాయించారు.విషయం తెలుసుకున్న పోలీసులుఅక్కడికి చేరుకున్న పోలీసులు గ్రామస్తులతో మాట్లాడి మీ గ్రామానికిసంబంధించిన



స్మశాన స్థలాన్ని రెవెన్యూ అధికారులతో చర్చించి ఈ సమస్య పరిష్కరిస్తామని పోలీసులు చెప్పగా రోడ్డు అడ్డంగా పెట్టిన రాళ్ళు కంపను తొలగించి గ్రామస్తులు ఆందోళన విరమించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి వాగులు, వంకలు స్మశానాలు కబ్జాకు గురైనటువంటి గుర్తించి వాటిని తొలగించడం వల్ల ఇలాంటి సమస్యలు పునరావతం కాకుండా ఉంటాయని పలువురు గ్రామస్తులు అవేదన వ్యక్తం చేశారు

## నకిలీ స్టాంపులకు నకళ్లు

**(మొదటి పేజీ తరువాయి)**పేరిట పెట్టి తాను బిల్డింగులు కట్టుకోవడం, తాళ్లపాక చెరువును చెరపట్టడం లాంటివన్నీ ఒక ఎత్తయితే పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నకిలీ స్టాంపులకు తగ్గట్టుగా నకలు రిజిష్టర్లను చొప్పించడం ఒక్కటే ఒక ఎత్తు.

**2020ల కన్నా 1950లలోనే ఎక్కువ రిజిస్ట్రేషన్లు**

1950 జూలై 18 నాటికి 887 డాక్యుమెంట్లు, 1953 అక్టోబరు 5వ తేదీ పగలు 11 గంటల సమయానికి 1,610 డాక్యుమెంట్లు, 1954 ఆగష్టు 28వ తేదీ ఒంటి గంట సమయానికి 1,419 డాక్యుమెంట్లు రిజిష్టరైనట్లు పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నకళ్లు ఇస్తున్నారు. అంటే స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలోనే సెలవులు పోనూ కాస్త అటూఇటుగా 565 రోజుల్లో 3,916 డాక్యుమెంట్లు రిజిష్టరయ్యాయి. రోజుకు సగటున 7 రిజిస్ట్రేషన్లు అన్నమాట. మరో విశేషమేమిటంటే 1950 శూన్యమాసంలో అంటే జూలై 18న మంగళవారం పూటా 17 రిజిస్ట్రేషన్లు (870 నుంచి 887) అయ్యాయి. అంటే ఆ ఏడాది రోజువారీ సగటు రిజిస్ట్రేషన్ల సంఖ్య కన్నా 11 రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరిగాయి. శూన్యమాసమైనా, మంగళవారమైనా కనీసం మంచి ముహూర్తమన్నా ఉందా అంటే ఏ ఒక్క ముహూర్తమూ లేదు. అయినా సరే ఆ రోజు 17 డాక్యుమెంట్లు రిజిష్టరయ్యాయి. ఆ విషయాన్ని ధృవీకరిస్తూ అక్కడి సబ్ రిజిస్ట్రార్ 2020 నవంబర్ 7వ తేదీ ఆ 17 డాక్యుమెంట్లకూ సమాచారం హక్కు చట్టం కింద నకళ్లు కూడా ఇచ్చారు.

**సంవత్సరాల వారీగా చూస్తే...**

1950 జూలై 18 నాటికి 199 రోజులు. అందులో 29 ఆదివారాలు, 7 రెండో శనివారాలు. నెలకో పర్వదినం అనుకున్నా అవి ఒక 7 రోజులు. మొత్తం 43 సెలవులు. అంటే 199 రోజుల్లో 43 రోజులు పోతే 156 రోజుల ఆఫీసు టైంలో 887 రిజిష్టర్లు అయ్యాయి. అంటే సగటున రోజుకు ఐదారు రిజిస్ట్రేషన్లు జరిగేవి. 1953 అక్టోబరు 5 నాటికి 278 రోజులు. అందులో 41 ఆదివారాలు. 9 రెండో శనివారాలు, 9 పర్వదినాలు వేసుకున్నా మొత్తం 59 సెలవు దినాలు. 278 రోజుల్లో 59 పోతే 219 రోజుల ఆఫీసు టైంలో 1610 రిజిష్టర్లు. అంటే రోజుకు ఏడెనిమిది రిజిస్ట్రేషన్లు జరిగేవి. 1954 ఆగష్టు 28 నాటికి 240 రోజులు. 34 ఆదివారాలు, 8 రెండో శనివారాలు, 8 పర్వదినాలు వేసుకున్నా మొత్తం 50 సెలవులు. 240 రోజుల్లో 50 పోతే 190 రోజులకు 1419 రిజిష్టర్లు. అంటే రోజుకు ఏడెనిమిది రిజిస్ట్రేషన్లు చేశారు.

**1950లో నకలు రికార్డులే మూడు**

పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 1950 నకలు రిజిష్టర్లు చెక్కుచెదరనివి మూడున్నాయి. అప్పట్లో నకళ్లు అంటే స్టాంపుల్లో ఉన్నదాన్ని రికార్డుల్లో రాసేవాళ్లు. అయితే ఒక రికార్డు అయిపోయాక ఇంకొకటి రాయలేదు. ప్రతిరోజూ మూడూ రాసేవాళ్లంట. అంటే 1950లోనే చిన్న ఊరైన పుల్లంపేటలో రిజిస్ట్రేషన్ చేసుకున్న డాక్యుమెంట్లకు నకళ్లు రాయడానికే ముగ్గురు ఉద్యోగులు ఉండేవారంట. ఈ అవకతవకలు అన్నింటిపైనా ప్రభుత్వం స్పందించి నిజాలు నిగ్గు తేల్చాలని, వెలకాంతలెందరున్నా కులకాంతకు సాటిరారనే విధంగా ఒరిజినల్ రికార్డుల విలువేంటో చాటిచెప్పాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## పేదసాదలపైనే "పవర్"

**(మొదటి పేజీ తరువాయి)**దర్జాగా కబ్జాలు చేసి బిల్డింగులు కట్టేసుకున్నోళ్ల జోలికే పోవడం లేదు.

**నిబంధనలు రైతులకేనా? మిగిలిన వారి చర్యలు కనపడవా?**

ఎండిపోతున్న పంటను కాపాడుకోవడానికి రైతు వేసిన బోరును నిబంధనల పేరుతో సీజ్ చేసిన అధికారులకు, అదే రైతు బోరుకు వోల్టా చట్ట నిబంధన ప్రకారం అతి దగ్గరలో వేసి రైతు బోరు పూర్తిగా నీరు లేకుండా చేసిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేధో రెవెన్యూ అధికారులకి తెలియాలి. రైతులకు మాత్రమే నిబంధనలను వర్తిస్తాయని విధంగా రెవెన్యూ అధికారులు వ్యవహరించడం చూస్తుంటే చర్యలు తీసుకునేందుకు మంచిగానే



లావాదేవీలు జరుగుతున్నాయనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. వోల్టా నిబంధన ప్రకారం ఒక బోరుకు అతి దగ్గరగా ఇంకో బోరు వేకూడదని చెప్తున్నా అధికారులు, మరి బోరు సీజ్ చేసిన రైతు బోరుకు అతి దగ్గరలో ఇంకొకరు బోర్ వేసినప్పుడు ఎక్కడ నిద్రపోతున్నారో చెప్పాలని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఒకపక్క పంట ఎండిపోతుంటే సహాయం చేయాల్సిన అధికారులే కొందరితో కుమ్మక్కై పూర్తిగా పంట నాశనం అయ్యేలా వ్యవహరించడం చూస్తుంటే అసలు చట్టం సామాన్యుల చుట్టం కాదని, కేవలం బలిసిన వాళ్లది, అధికారులకు ఆమ్యామ్యాలు ఇచ్చేవారిధిలా తయారయింది. మొత్తానికి ఒంటిమిట్ట రెవిన్యూ అధికారుల లీలలు చూస్తుంటే సామాన్యులకు ఎట్టి పరిస్థితుల్లోనూ న్యాయం జరిగే అవకాశాలు కనిపించడం లేదు.

**ఎండిన పంట పాపం ఎవరిది?**

పచ్చగా సాగు చేసుకుంటున్నా తన పొలానికి అనుకొని తన బోరుకు అనుకొని వేరే వ్యక్తి అతి దగ్గరలో బోరు వేసినప్పుడు, తన బోరులో పూర్తిగా నీరు అడుగంటిపోయినప్పుడు ఫిర్యాదు చేసినప్పుడు పట్టించుకోని రెవెన్యూ అధికారులు ఇప్పుడు మాత్రం తాను పంట కాపాడుకోవడం కోసం బోరు వేస్తే వోల్టా చట్టం గుర్తొచ్చిందని, మరి అప్పుడు ఎందుకు గుర్తుకు రాలేదని బాధితులు ప్రశ్నించారు. ఒంటిమిట్ట రెవెన్యూ కార్యాలయంలో కాసులు ఎవరు కురిపిస్తే వారికి అనుకూలంగా పనులు జరుగుతున్నాయి తప్ప ఎక్కడ నిబంధనల వ్యవహరించడం లేదని, రెవెన్యూ అధికారులకు అంత దమ్ము ఉంటే ప్రభుత్వ భూములను, కాలువలను, గుట్టలను, వోల్టాకు విరుద్ధంగా వ్యవహరించి బోర్లు వేసిన వాటిని తొలగించాలని, అలా కాకుండా సామాన్యుల పై జులుం ప్రదర్శించడం భావ్యం కాదని బాధితులు తెలియజేశారు.

**తహసిల్దార్ గారు,,, చర్యలు తీసుకునే దమ్ముందా?**

తాహసిల్దార్ గారు తమరు నిబంధనల మేర వ్యవహరించే దమ్ముంటే తాము ప్రభుత్వ భూములను, ఇతర ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు అండగా ఉంటామని స్థానిక నాయకులు తెలియజేస్తున్నారు. కేవలం తెలుగుదేశం కార్యకర్తలపై కక్ష కట్టి ఇతర పార్టీల ప్రోత్బలంతో పని చేస్తే మాత్రం అతి త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకోవాల్స వస్తుందని, ప్రతి ఒక్కరికి నిబంధనల మేర వ్యవహరించి ఒంటిమిట్ట మండలంలో ఉన్న ఆక్రమానలను తొలగించి ప్రభుత్వ ఉద్యోగులు నిజాయితీని నిరూపించుకోవాలని, అలాగే టిడిపి కార్యకర్తలు, నాయకులు ఒంటిమిట్ట మండలంలో ఇచ్చిన ఫిర్యాదులపై విచారించి ఆక్రమణలను తొలగించాలని టిడిపి నాయకులు కోరుతున్నార. మొత్తానికి ఒంటిమిట్ట రెవెన్యూ అధికారుల లీలలు చూస్తుంటే అన్నీ ఇన్ని కావని, సామాన్యులపై తప్ప బలిసినోళ్లపై ఎటువంటి చర్యలు తీసుకోరని మరోసారి నిరూపితమైంది. వోల్టా చట్టం నిజమే కానీ ఒక రైతు జీవితం ఉల్టా అవుతుందని మాత్రం గ్రహించలేని రెవెన్యూ అధికారులు మరి ఎండిపోతున్న రైతు పంటను ఎలా కాపాడతారో సమాధానం ఇవ్వాల్సన అవసరం ఉంది.



## మూగజీవాల దాహార్తి తీరుస్తున్న యోగేశ్వర్ రెడ్డి



**రామాపురం మేజర్ న్యూస్:** ఇప్పుడున్న సమాజంలో నా భార్య బిడ్డలు సంసారం అని స్వార్థంతో నడుస్తున్న మానవతా వవస్థ అలాంటి దానికి విరుద్ధంగా మానవత్వం చాటుకున్న యువ నాయకుడు యోగేశ్వర్ రెడ్డి తన సొంత నిధులతో నీళ్ల తొట్టి నిర్మించి దూరంగా ఉన్న బోరు నుండి పైపులు వేసి ఆ తొట్టికి నీళ్లు నింపి మూగజీవాల దాహార్తి తీరుస్తున్నాడు ఈ ఘటనఅన్నమయ్య జిల్లా రామాపురం మండలం నల్లగుట్ట పల్లి గ్రామం బి రాచపల్లి నందు రోడ్డుపైన నీటి తొట్టిని నిర్మించి మూగజీవాల దాహం తీరుస్తున్న బి రాచపల్లికి చెందిన యోగేశ్వర్ రెడ్డి.



## వైభవంగా శ్రీ వరసిద్ధి వినాయక స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ పూజ



**మదనపల్లి టౌన్, మేజర్‌న్యూస్ :** మదనపల్లి మండలం బొమ్మనచెరువులో ఆదివారం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ పూజ కార్యక్రమాలు కడు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి నిర్వహింపబడిన హెూమములు, పూజలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికితెలుగుయువతరాష్ట్రఅధ్యక్షులు శ్రీరామ్ చినబాబుముఖ్యఅతిథిగాహాజర య్యారు ఆయన వెంటపార్లమెంట్‌జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు, ముద్దుకృష్ణమ నాయుడు, శేషాద్రి, సిద్దునాయుడు,నరేంద్ర,రామకృష్ణ, నా రాయణ, గుర్రప్ప,ఉదయ్‌కుమార్, కమలాకర్ నాయుడు, బొమ్మనచెరువు గ్రామస్తులు పాల్గొన్నారు

## కేశఖండన మహోత్సవంలో పాల్గొన్న హరితమ్మ ,టిడిపి యువ నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి

**చిన్నమండెం మేజర్ న్యూస్ :** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి శ్రీమతి హరితమ్మ తనయుడు టిడిపి యువ నాయకులు నిచ్చల్ నాగిరెడ్డిచిన్నమండెం మండలం, చిన్నర్సుపల్లె గ్రామంలో జరిగిన వేల్పుల హరికృష్ణ తనయుడు వీర్రాజ్ కేశఖండన మహెూత్సవంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శ్రీమతి హరితమ్మ టిడిపి యువనాయకులు నిచ్చల్ నాగిరెడ్డి చిన్నర్సుపల్లి గ్రామానికి చేరుకోగానే వేల్పుల హరికృష్ణ పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల నూతన కమిటీ ఏర్పాటు



**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఒంటిమిట్ట చెరువు కట్ట పై ఉన్న వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద ఆదివారం మండల స్థాయి నూతన వికలాంగుల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఒంటి మిట్ట మండల అధ్యక్షులుగా చిట్టేటి. రామచంద్రయ్య, ఉపాధ్యక్షులుగా కొత్తపల్లిగురప్పకార్యదర్శిపోతిరెడ్డి.ఆలుమురయ్య,కోశాధికారి సుబ్బరా యుడు లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వికలాంగుల సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆ సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామన్నారు.వికలాంగులకుఇళ్లస్థలాలు,అంత్యోదయ కార్డులు ప్రభుత్వం నుంచి ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా 50% రాయితీ రుణాలుబ్యాంకులద్వారాఇప్పించేందుకుకృషిచేస్తామన్నారు. దివ్యాంగులకు బ్యాటరీ సైకిల్, మోటార్ సైకిల్ ప్రభుత్వం నుంచి ఇప్పించేందుకు ప్రయ త్నిస్తామన్నారు. అనంతరం ఒంటిమిట్ట తాసిల్దార్ కు వినతి పత్రం అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు అన్యం .చిన్న సుబ్బయ్యయాదవ్,జిల్లాఅధ్యక్షుడుమాతయ్య,రామచంద్రయ్య ,గురప్ప,నల్ల గుండు .హరినాథ్ రెడ్డి ,సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పెనగలూరులో మట్టి మాఫియా జోరు

### – పట్టించుకోని అధికారులు



అక్రమ రవాణా కోసం జెసిబి ద్వారా మట్టిని తీస్తున్న దృశ్యం

**పెనగలూరు, మేజర్‌న్యూస్ :** పెనగలూరు మండలంలోని కంబాల కుంటగ్రామానికిదగ్గరగా ఉన్నటువంటి చెరువులో గత మూడు రోజులుగా మట్టిని జెసిబి ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణా చేయుచున్నారు అని గ్రామ ప్రజలు తెలియజేశారు. అంతేకాకుండా అదే దారిలో రెవెన్యూ సిబ్బంది మొత్తంప్రయాణం చేస్తూనే ఉంటారు కానీ ఏ అధికారి కూడా ప్రశ్నించడం లేదు,అనిగ్రామప్రజలువాపోతున్నారు.ఇకనైనాఈప్రచురణతో అధికారులు గుర్తించిమట్టిఅక్రమ రవాణాకు అడ్డుకట్ట కట్టవలసినదిగా తెలియజేశారు.

## రేషన్ బియ్యం అమ్ముకున్న హాస్టల్ వార్డెన్ , సిబ్బందినీ వెంటనే సస్పెండ్ చేయాలి




**రాయచోటి రూరల్ ,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం పరిధిలో ఉన్న ప్రభుత్వ బీసీ బాలురు వసతి గృహం నందు రేషన్ బియ్యం అమ్ముకున్న వార్డెన్‌గా పనిచేస్తున్న శ్రీనివాసులు ను మరియు అక్కడ ఉన్న ఖాదర్బాషా వెంకటేష్ లను వెంటనే సస్పెండ్ చేయాలని . సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్. అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ ఆదివారం డిమాండ్ చేశారు. రెండు బస్తాలు బియ్యం ప్యాకెట్లు ఆటోలో వేసుకుబోతున్న సందర్భంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తుమ్మల లవకుమార్ పట్టుకొని స్థానిక ఎమ్మార్వోకి,జిల్లా బీసీ అధికారి సురేష్‌కి సమాచారం అందివ్వడం జరిగింది అన్నారు. అయినప్పటికీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు. ఎమ్మార్వో భాగ్యలత జిల్లా బీసీ అధికారి సురేష్ విచారణ పేరుతో సబ్జెక్టు డైవర్ట్ చేస్తున్నట్లు జిల్లా బీసీ అధికారి సురేష్ వ్యవహారం చూస్తుంటే లోలోపల ఏమైనా ముడుపులు ముట్టా యేమో అనే అనుమానాలకు తావి స్తోంద న్నారు. ఎందుకంటే నిన్నటి దినమున రేషన్ పట్టుబడితే ఇంత వరకు కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడానికి కారణాలు ఏమై ఉండొచ్చు అని అన్నారు. అదేవిధంగా రేషన్ బియ్యం అమ్మకానికి కారకులైన వార్డెన్ శ్రీనివాసులును సస్పెండ్ చేయ కుండా విచారణ పేరుతో కాలయాపన చేయడం ఏంటని అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులు ఆకలి తీర్చాలని విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్లో అమ్ము కోవడాన్ని తీవ్రంగా వ్యతిరే కిస్తు న్నామన్నారు. చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడుతున్న వెంకటేష్ ఖాదర్బాషాలను ఏ విధంగా గాలి వీడుకు పంపించారు. అనేదానిపై విచారణ జరిపి బాధ్యులైన వారి పైన చర్యలు తీసుకోవాలి అన్నారు. పైన తెలియపరిచిన అన్ని విషయాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను వెంటనే విధుల నుంచి సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేసారు

## పీలేరులో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు పాత బస్టాండు వీధిలోని మెయిన్ పాఠశాలలో తిరుపతి రోటరీ క్లబ్ శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి వారు ఆదివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పది రకాల రోగాలకు సంబ ంధించి పరీక్షలు నిర్వహించారు. ప్రత్యేకించి కంటికి సంబంధించి చికిత్స కై ఎక్కువ మంది వచ్చారు. 156 మంది పరీక్షలు చేయించుకుని మందులు మాత్రలు తీసుకొని పొగ 23 మంది సర్జరీకు అర్హులయ్యారు. 23 మందికి పై మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నవారు సోమవారం తిరుపతికి రమ్మన్నారు. ప్రముఖ వైద్య నిపుణులు పీలేరు కు చెందిన డాక్టర్ ఆయేషాఖాతున్, తిరుపతికి చెందిన డాక్టర్ నీలావతి డాక్టర్ తనూజ డాక్టర్ నీలిమ వైద్య శిబిరంలో పాల్గొని చికిత్సను అందించారు.



## రైల్వే కోడూరు ప్రాంత మిల్లులకు ముగ్గు రాయి ఇవ్వండి, కార్మికులను ఆదుకోండి

### ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర్ నాయుడు



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** మంగంపేట ప్రాంతంలోని మిల్లు యజమానులకు ఒకే రేటుకు ముగ్గురాయిని కోడూరు ప్రాంతం వారికి ఇవ్వాలని రైల్వేకోడూరు మిల్లు యజమానుల సంఘం అధ్యక్షులు ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర్ నాయుడు అన్నారు. ఆదివారం స్థానిక పట్టణంలోని ఒక ప్రైవేటు కళ్యాణ మండపం నందు ముగ్గురాళ్ల మిల్లు యజమానుల ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగంపేట ప్రాంతంలో ఉన్న 84 మిల్లుల ద్వారా దాదాపు 4,వేల మంది కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని ఇక్కడ మిల్లు యజమానులకు రాయి ఇవ్వకుంటే ఆ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు మెండుగా ఉన్నాయని అన్నారు. ఈ ప్రాంతం నుండే కాకుండా విజయవాడ ప్రాంతం నందు టెండర్ వేసిన వారికి ఇస్తే రైల్వే కోడూరు, మంగంపేట ప్రాంతము నందు ఉన్న మిల్లులు పూర్తిస్థాయిలో దెబ్బతిని పోతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం విజయవాడకు రైల్వేకోడూరు మిల్లుల ముగ్గు రాయి రేటు 510 మాత్రమే తేడా ఉందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపి మంగంపేట ప్రాంతము నందు ఉన్న మిల్లుల యజమానుల పరిస్థితిని అర్థం చేసుకొని ముగ్గు రాయి రేటు విషయాన్ని పునః పరిశీలించాలని వారు ఈ సమా వేశంలో చర్చించారు. ముఖ్యంగా మిల్లుల పరిస్థితి వేగవంతంగా ఎండితో చర్చించి మిల్లు యజ మానులను, పనిచేస్తున్న కార్మికులను వెంటనే రక్షించాలని వారు పేర్కొన్నారు. అనంతరం మంగళవారం విజయవాడలోని ఏపీఎండిసి ఎండితో చర్చించనున్నట్లు మాచినేని విశ్వేశ్వర్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌలూరి మోహన్ రెడ్డి, కౌలూరి నారాయణరెడ్డి, గల్లా శ్రీనివాసులు, పోతల లక్ష్మీనారాయణ, తోట రామ్ సాయి, కల్లా చలపతి, దార్ల రామనాథం ,గజ్జల శ్రీనివాసరెడ్డి ,రమణ, రవి, రాజయ్య నాయుడు, రామచంద్రారెడ్డి, తో పాటు 50 మంది మిల్లు యజమానులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తాం



## మునగ ప్రాంత గ్రామాల్లో చమర్తి పర్యటన

**నందలూరు,మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజకవర్గం, నందలూరు మండలం, కోనాపురం వెంకటాయం పేట గ్రామాల్లో తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్య లను,మత్స్యకారులు ఎదు ర్కొంటున్న సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా మునక ప్రాంతాల్లో ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలను అతి త్వరలో పరిష్కరిస్తామని ఆయన వారికి హామీ ఇచ్చారు. మత్స్యకారులకు అన్ని రకాలుగా అండగా ఉంటా మని వారికి హామీ ఇచ్చారు. అంతకుముందు గ్రామంలో పర్యటించిన ఆయనకు గ్రామస్తులు గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నంద లూరు మండల పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, నందలూరు రెస్టారెంట్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్,రాజంపేట మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్య నాయుడు, మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు, కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పోలి చెరువు సంఘం అధ్యక్షులు నాగేశ్వర నాయుడు,మదన్మోహన్పురం టిడిపి గ్రామ అధ్యక్షులు ప్రసాద్, గ్రామస్తులు నాయుడు, వెంకటేష్, వెంకటరమణ,పెంచలయ్య,శీను తది తరులు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పల్లె అభివృద్ధి వైపు పరుగులు

## పట్టణాలకు ధీటుగా పల్లెల అభివృద్ధి - చమర్తి జగన్మోహన్ రాజు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి పల్లెను అభివృద్ధి దిశగా,నడిపించేందుకు ఎన్డీఏ,తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తూ మౌలిక సదుపాయాల కలపని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందనీ రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు తెలియ జేశారు. రాజంపేట మండలం, అగ్రహారం వడ్డిపల్లె నందు పర్యటిస్తూ నూతన సి.సి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను చమర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్య నాయుడు,శవనవారిపల్లె సర్పంచ్ కోటయ్య నాయుడు,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,మాజీ కల్లుగీత కార్మిక రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య,ఎంపీటీసీ సురేష్, మాజీ మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు,మైనారిటీ మండల ప్రధాన కార్యదర్శి ఎస్కే కరీమ్, విజయ్ కుమార్,ఎన్నారై టిడిపి బిసి అధ్యక్షులు వెంకటేష్ వెంకటసుబ్బయ్య సుబ్బరాయుడు శీను ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొగటవీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**మదనపల్లి టౌన్ మేజర్ న్యూస్ :** తొగటవీర క్షత్రియ సంఘం, రమా నేత్రాలయ ఆసుపత్రి ఆధ్వర్యంలోఆదివారం శ్రీ చౌడేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు హాజర య్యారు. ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ ప్రజలకు కంటి చూపు మందగించి ఇబ్బంది పడకుండా సమస్యను పరిష్కారం చేయడం కోసమే ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బండి పవన్, దీపు, మోడెం శివ కుమార్, మహబూబ్ ఖాన్, తొగట వీర క్షత్రియ సంఘం నేతలు, రమా నేత్రాలయఆసుపత్రిసిబ్బందితదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## జనసేన ఇన్చార్జ్ పోతుల సాయినాథ్



**తంబళ్లపల్లె , మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తంబళ్లపల్లె నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ తెలిపారు. ఆదివారం ఆయన గుండ్ల పల్లి చెంద్రాయుని చెరువును పరిశీలించారు. చెరువు తూము మర మ్మతులు, కాలువలు నిర్మాణాలపై ఆయకట్టు చైర్మన్ జి వెంకట రమ ణారెడ్డి, వైస్ చైర్మన్ పెద్దప్పుల్ల,మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ నాయుడు, జనసేన నాయకుడు జి సిద్దమల్ రెడ్డిలు సాయినాథ్ కు తెలుపగా ఆయన వెంటనే స్పందించి చెరువు అభివృద్ధి నిధుల మంజూరు కోసం జిల్లా స్థాయి అధికారులతో పాటు ఇరిగేషన్ అధికారులతో సంప్రదించి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కాలా నారాయణ, బిసి నాయకుడు పెద్ద వీర భద్ర,ఈ. రెడ్డప్ప నాయుడు, ఎమ్మార్పీఎస్ తంబళ్లపల్లె ఇంచార్జ్ వేటా మల్లికార్జున, పెద్దరెడ్డెప్ప, సురేంద్రరెడ్డి, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

# పెద్దమండ్యంలో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల మెరుపు దాడులు

## - 15 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్ - రూ. 2.20 లక్షలు నగదు, 16 బైకులు, మొబైల్ ఫోన్స్ సీజ్





**మదనపల్లి టౌన్, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా పెద్దమండ్యంలో పేకాటను నిర్వహిస్తున్న స్థావరంపై ఆదివారం టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు చేసి 15 మంది జూదరులను అరెస్టు చేశారు. పెద్దమండ్యం ఎస్ఐ పివి రమణ అందించిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. పెద్దమండ్యం మండలం బండమీదపల్లి పంచాయతీ, కొట్టేవాండ్లపల్లి వద్ద శనివారం సాయంత్రం పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు కు ముందస్తు సమాచారం అందిందన్నారు. ఎస్పీ ఆదేశాలతో వెంటనే రాయచోటి స్పెషల్ ఫోర్స్ పోలీసులు దాడులు జరిపి 15 మంది పేకాట రాయుళ్లను అదుపులో తీసుకొన్నారు. వారి వద్ద నుంచి రూ. 2.20 లక్షల నగదు, 14 మొబైల్ ఫోన్లు, 16 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అనంతరం జూదరులను పెద్దమండ్యం పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామని ఆయన తెలిపారు.

# వైభవంగా శ్రీకృష్ణదేవరాయల 554వ జయంతి వేడుకలు

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని ప్రధాన రహదారి వద్దనున్న శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని ఘనంగా ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని రైల్వేకోడూరు వైసిపి నాయకులు,వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత కృష్ణదేవరాయల మార్గాన్ని ఎంచుకోవాలని మంచి పనులను దృష్టిలో ఉంచుకొని యువకులు ఆయన అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు. ప్రతి ఏటా ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వహిస్తామని రామిరెడ్డి ధ్వజారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రమేష్ ఎంపీటీసీ మహేష్ బండారు మల్లికార్జున, మండల నాగేంద్ర ఫరూఖ్, నందా బాల కృష్ణారెడ్డి శంకర్ రెడ్డి సుబ్బరాయుడు గల్ల శీను తదితరులు పాల్గొన్నారు.



# యాసిడ్ దాడికి గురై చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శించిన షాజహాన్ భాష



**మదనపల్లి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రేమికుల దినోత్సవం రోజున ప్రేమోన్మాది గణేష్ చేతిలో యాసిడ్ దాడికి గురైన బాధితురాలు గౌతమి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో శుక్రవారం నాడు బెంగళూరు నందు వైట్ ఫీల్డ్ లోని వైదేహి హాస్పిటల్ కు తరలించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మదనపల్లి శాసనసభ్యులు ఎం షాజ హాన్ బాషా ఆదివారం సాయంత్రం బెంగళూరులోని వైదేహి హాస్పిటల్ కి చేరుకొని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గౌతమిని పరా మర్శించి డాక్టర్లతో మెరుగైన వైద్యం అందించాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, లోకేష్ బాబు వీరి కుటుం బానికి అన్ని విధాలుగా ఆదుకుంటారని, ఆమె తల్లిదండ్రులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఆసుపత్రి ఖర్చు టిడిపి ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ప్రస్తుతం గౌతమి ఆరోగ్య పరిస్థితి కొంచెం మెరుగ్గా ఉందన్నారు.



# ప్రతి విద్యార్థి టాప్ వన్‌లో నిలిచేందుకు చదవాలి

ఫౌండర్ గురుదేవ్ రామిరెడ్డి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి టాప్ వన్ లో నిలిచేందుకు ప్రయత్నం చేయాలని టీ కే ఆర్ జీవన్ జ్యోతి ఫౌండర్ గురుదేవ్ రామ్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక టీ కే ఆర్ హైస్కూల్ నందు ఫేర్వెల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండర్ గురుదేవ్ రామిరెడ్డి మాట్లాడుతూ గత ఏడాది జమ్మలమడుగు పట్టణంలో మరియు నియోజకవర్గంలో మొదటి స్థానంలో మన పాఠశాల నిలిచిందన్నారు. అదే కృషి, పట్టుదలతో విద్యార్థులందరూ చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రమశిక్షణ కలిగిన ప్రతి ఒక్కరూ జీవితంలో రానిస్తారన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు డిసి గురు శేఖర్ యాదవ్ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్య భవిష్యత్తులో మీ కాళ్ళ మీద మీరు నిలబడేందుకు దారి చూపిస్తుందన్నారు. మంచి భవిష్యత్తు కోసం ఈ పదవ తరగతి మార్కులు దోహదపడతాయన్నారు. 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులను గమనించి మలుచుకోవాలన్నారు.ఇష్టపడి సబ్జెక్టును చదివితే కష్టం ఉండదన్నారు.ప్రణాళికతో చదవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి ఉపాధ్యాయులు మరియు ఆ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ దేవరాయు జయంతి వేడుకలు




పులివెందుల, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం ఆధ్యక్షుడు గూడూరు గురు ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకృష్ణ దేవరాయల 554వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలం గల్ల సర్కిల్ సమీపంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పాలభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయులు విజయ నగర సామ్రాజ్య చక్రవర్తిగా ఉంటూ ఎన్నో ఆలయాలను నిర్మించి చరిత్రలో ఎక్కాడన్నారు. దేశ బాషలందు తెలుగు లెస్స అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తిఅని కొనియాడారు. ఆయన చూపిన బాటలో ముందుకు పోతూ సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాచనేని ఆంజనేయులు, మాజీ అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు, యూత్ ప్రెసిడెంట్ జగన్, ఉపకార్యదర్శి దరిమిశెట్టి బాబు, పూల రమేష్బాబు, సాగర్బాబు, వెంకటనారాయణ, వీరయ్య, చలపతి, వెంకటేష్, నక్కా బాలయ్య, నాగేంద్ర, అల్లం చిన్న రంగనాయకు, కృష్ణయ్య, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సాహితీ మహర్షి భూతపురి చార్య కె.కృష్ణారెడ్డి




కడప కల్చరల్, మేజర్‌న్యూస్ : కవితా రచనను ఒక తపస్సులా భావించి అనేక మహాకావ్యాలను రచించిన అక్షర తపస్వి డా భూతపురి సుబ్రహ్మణ్య శర్మ అని యోగి వేమన విశ్వవిద్యా లయం వైస్‌ఛాన్సలర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి అన్నారు. డా భూత పురి సుబ్రహ్మణ్య శర్మ మెమో రియల్ ట్రస్టు, అల్లసాని పెద్దన సాహిత్య పీఠం సంయుక్తంగా ఆదివారం ఉదయం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలోని బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో డా భూత పురి సుబ్రహ్మణ్య శర్మ 88వ జయంతి, 23వ స్మారక పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాయి. కార్యక్రమంలో ముందుగా అతిథులు దీపప్రకాశనం చేసి, భూతపురి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు సాహితీవేత్తలు, సాహితీ ప్రియులు, భూతపురి ఆత్మీయులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### ఇంధన పొదుపు పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలి, వాగ్దాన్ ర్యాలీ నిర్వహించిన ఆయిల్ కంపెనీ ప్రతినిధులు




కడప, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇంధన పొదుపు పై అవగాహన పెంపొందించుకోవాలని ఆయిల్ కంపెనీ ఇండస్ట్రీ ప్రతినిధులు పిలుపునిచ్చారు. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ద్వారా క్లీన్ పర్యావరణ పరిరక్షణ అనే నినాదం కోసం ఆదివారం కడప నగరంలోని మహావీర్ సర్కిల్ వద్ద హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ ), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ఆయిల్ ఇండస్ట్రీ సంస్థలకు చెందిన ప్రతినిధులు సంబంధిత ఉద్యోగులు వాగ్దాన్ ర్యాలీ నిర్వహించారు. భారతదేశ దేశం ముడిసరుకు దిగుమతులపై ఆధారపడడం తగ్గించడంలో మనమందరం భాగస్వాములు కావాలని పర్యావరణ పరిరక్షణ కోసం ఇంధన ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందని హిందుస్థాన్ పెట్రోలియం కడప రీజినల్ మేనేజర్ బొడ్డేపల్లి మన్మధరావు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఆయిల్ కంపెనీలు ఇచ్చిన పిలుపుమేరకు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావడంతో పాటు విదేశీ ముడి సరుకును దిగుమతి చేసుకోవడంలో పెరుగుతున్న వ్యయాన్ని అరికట్టడానికి కృషి చేయాలన్నారు. అలాగే శిలాజ ఇంధనాలను కాంచడం ద్వారా వెలువడే గ్రీన్ హౌస్ వాయువుల ప్రతికూల ప్రభావాన్ని పర్యావరణాన్ని రక్షించడం అంతిమ లక్ష్యంగా చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్లాకార్డుల ప్రదర్శన నిర్వహించడంతో పాటు మహావీర్ సర్కిల్ నుంచి కొత్త కలెక్టరేట్, ప్రభుత్వ జూనియర్ కళాశాల మీదుగా ఈ ర్యాలీ రిమ్స్ వరకు కొనసాగింది ఈ కార్యక్రమంలో హిందుస్థాన్ పెట్రోలియం కడప రీజినల్ మేనేజర్ మన్మధరావు, చీఫ్ డిపో మేనేజర్ హెచ్పీసీఎల్ సతీష్ కుమార్, వీడిపిఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ తోటగిరి ఓబయ్య, రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్ గంగన్న, అలాగే హిందుస్థాన్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియంల ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు







పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా స్థానిక శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పిల్లలు, పెద్దలు ఆటపాటలతో ప్రాంగణమంతా సందడిగా మారింది. లిశ్రీ కోలా ప్రసాద్‌లి వారి సహకారంతో మాస్టర్ డాక్టర్. మనోహర్, మనూస్ డ్యాన్స్ అకాడమీ, కదిరి వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దేవాది దేవ గణపతి దేవ అంటూ సాగే ఈ పాటతో మొదలై కొండలలో నెలకొన్న కోనేటి రాయడు వాడు,గోదారి గట్టు మీద రామ సిలకవే, 'బుట్టబొమ్మ బుట్టబొమ్మ'ఓ పిల్లగా యంకటేషు తార్ మార్ తక్కర్ మార్ తదితెర పాటలకు చిన్నారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం ఏఓ సుధాకర్ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు మాస్టర్ %ణతీ%. మనోహర్, కోలా ప్రసాద్, పరిపాలనా అధికారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పుష్పగిరిలో రెండు వీరగల్లుల విగ్రహాలలో పోలికలు





వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలో అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న పుష్పగిరి క్షేత్రంలో రెండు వీరగల్లుల విగ్రహాలలో పోలికలు భేష్ గ్గా ఉన్నాయని రచయిత, చరిత్ర, పరిశోధకులు బొమ్మిశెట్టి రమేష్ తెలిపారు, ఈ సందర్భంగా ఆదివారం విలేకరులకు ఇచ్చిన వివరాల మేరకు బొమ్మి శెట్టి మాట్లాడుతూ ఒక వీరగల్లు విగ్రహం పెన్నా (పినాకిని)నది ఎడమవైపు కొండపైన ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణం ప్రక్కగా ఉంది. మరొక విగ్రహం (నెంబర్ 20)పెన్నా నదికి కుడివైపు ఉన్న పుష్పగిరి గ్రామంలోని శ్రీ వైద్యనాథ స్వామి ఆలయం లోనిది. రెండు విగ్రహాలలో వీరులు గుర్రంపై ఉన్నారు. ఒక విగ్రహంలోని వీరుడు(రాజు) ఎడమవైపు గుర్రాన్ని పట్టుకొని కుడి చేతిలో అద్భుతమైన, ప్రత్యేకమైన గదను పోలిన ఆయుధాన్ని పట్టుకొని ఉన్నారు. రాజుకు కుడి వైపు నడుముకు పిడిబాకు(సురిక) ఉంది. అలాగే ఒక పెద్ద కత్తి కుడి కాలు వైపు ఉన్నట్లుగా శిల్పులు అద్భుతంగా చెక్కారు. ఈ వీరునికి పెద్ద చిత్రాన్ని పడుతూ ఒక భట్టుడు ఉన్నట్లు శిల్పులు చెక్కారు.20వ నెంబర్ విగ్రహంలో వీరుడు ఖడ్గాన్ని ధరించి ఉన్నారు. రెండు విగ్రహాలలో వీరులు కొప్పులు ధరించి ఉన్నారు. ఈ రెండు విగ్రహాలలో మధ్యన చతురస్రాకార గదిలో మరణించిన వీరుని తీసుకువెళ్తున్న వింజమరులు(రంభ, ఊర్వశి, మేనక వంటి అప్సరసలు) అద్భుతంగా కాన వస్తున్నారు. శ్రీ లక్ష్మి చెన్నకేశవ చెన్నకేశవ స్వామి ఆలయ సముదాయ ప్రాంగణం లోని వీరగల్లు పూర్తిగా శైవుల శైలిలో ఉంది. అలాగే శ్రీ వైద్యనాథ స్వామి ఆలయంలోని 20వ నెంబర్ వీరగల్లు లో అర్ధచంద్రా కృతిలో ఉన్న భాగంలో వీరుడు తలపై కిరీటాన్ని ధరించి శైవుల శైలిలో కనబడుతున్నాడు. ఈ విగ్రహంలో చతురస్రాకార గది పార్శ్వ భాగాలలో త్రిశూల ధ్వజాలు చెక్కబడి ఉండడం విశేషం. ఇదే విగ్రహం పై భాగంలో అర్ధచంద్రా కృతి భాగంలో రెండు వైపులా పూర్ణకుంభాలుంటూ అబ్బురపరుస్తోంది అన్నారు, ఈ రెండు విగ్రహాలలో పై వైపు శివలింగం ఉంది. లింగానికి ప్రక్కగా ఒక విగ్రహంలో కొప్పు ధరించి వీరుడు శివునికి నమస్కరిస్తూ శివైక్యం పొందారు. 20వ విగ్రహంలో వీరుడు కిరీటాన్ని ధరించి శైవ సాంప్రదాయంలో ఉండి శివైక్యం పొందారు. రెండు విగ్రహాల లోని వీరుని చెవులలో చెవి దిద్దులు చాలా పెద్దవిగా ఉన్నాయి అని తెలిపారు, పుష్పగిరిలోని ఈ రెండు వీరగల్లుల విగ్రహలు చాలా దగ్గరి పోలికలను చూపుతున్నాయి. వీరులు ధరించిన ఆభరణాలు, తల కట్టు, వేషధారణ ఆనాటి అలంకరణ రీతులకు అద్దం పడుతున్నట్టు శిల్పులు తమ శిల్పకళా నైపుణ్యంతో చెప్పకనే చెప్పారని చరిత్రకారుడు వివరించారు అన్నారు, ఈ వీర గల్లుల సమాచారాన్ని ప్రముఖ స్థపతి, వాస్తు శిల్ప కళా వాచస్పతి శివ నాగిరెడ్డికి తెలుపగా ఆయన ఇవి 14వ శతాబ్దం నాటివని తెలిపారు..

## శ్రీకృష్ణదేవరాయుల 554వ జయంతి వేడుకలు



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : బలిసంఘం అధ్యక్షులు తుపాకుల రాఘవేంద్ర ఆధ్వర్యంలో సింహాద్రిపురం శ్రీకృష్ణదేవరాయుల 554వ జయంతి వేడుకలు సింహాద్రిపురం మండలంలో ఆదివారం బొడ్డయ్యపాలెం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా॥శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పాలాభిషేకం, పూలమాలలు వేసి బలిజ సంఘీయులు ఆ మహనీయుని స్మృతికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తుపాకుల రాఘవేంద్ర మాట్లాడుతూ శ్రీ కృష్ణదేవరాయలు విజయనగర సామ్రాజ్య చక్రవర్తి, తెలుగు ప్రబంధ కవి, సాహితీ సమరాంగణ సార్వభౌమునిగా ప్రఖ్యాతుడు. దేశభాషలందు తెలుగు లెస్స అంటూ తెలుగు భాష జాతి వైభవాన్ని ప్రపంచం నలుమూలలకు తెలియజేసిన విజయనగర సామ్రాజ్య మహా చక్రవర్తి .ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎస్.నాగ శంకర,వైస్ ప్రెసిడెంట్ ఇండ్ల రామకృష్ణ, డాక్టర్ సాయి, వై.సూర్యనారాయణ, వై.వెంకటనారాయణ, సాంబశివుడు, తుపాకుల రమణ, పి.శ్రీనివాస్ రావు, బలిజ సంఘీయులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక పోటీల్లో ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రతిభ



వేంపల్లె, మేజర్‌న్యూస్: సాంస్కృతిక పోటీల్లో ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు అత్యంత ప్రతిభను సాధించినట్లు డైరెక్టర్ ఏవీఎస్ కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు. గుంటూరు జిల్లా వడ్లమూడి గ్రామం విజ్ఞాన్ యూనివర్సిటీలో నిర్వహించిన విజ్ఞాన్ మహోత్సవ్ 2025 కార్యక్రమంలో భాగంగా సాహిత్య, కళా పోటీలలో త్రిబుల్ ఐటీ విద్యార్థిని విద్యార్థులు జీవన్, శ్రీమన్నార్, క్రైసిస్, అఖిల్ అహ్మద్, రూప శ్రీ, సంతోషిని ప్రణతి, లిఖితాంజలి, విజయ భాస్కర్, అఖిల, సిద్ధార్థ, కులశేఖర్, కార్తీక్, యజ్ఞ లు తమ ప్రతిభను చూసి రాణించారు. క్విజ్ పోటీల్లో రెండవ స్థానం, మాస్టర్ పోరేటర్‌లో మూడో స్థానం, శాస్త్రీయ సంగీత పోటీల్లో మూడో స్థానం, టైక్వాండలో రెండవ స్థానం సాధించినట్లు తెలిపారు. వివిధ పోటీల్లో ప్రతిభ సాధించడం పట్ల డైరెక్టర్‌తో పాటు ఆంగ్ల అధ్యాపకులు మణికిరణ్, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు.

## మొదటి సెమిస్టర్ ఫలితాల్లో పెండ్లిమర్రి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ

### బి.ఏ ఎకనామిక్స్ హనర్స్ విద్యార్థిని చల్లా వెంకట కల్యాణికి 9.5 గ్రేడ్ పాయింట్లు



పెండ్లిమర్రి మేజర్‌న్యూస్: యోగి వేమన యూనివర్సిటీ ప్రకటించిన మొదటి సెమిస్టర్ ఫలితాల్లో బి. ఏ ఎకనామిక్స్ హనర్స్ విద్యార్థిని చల్లా వెంకట కల్యాణి 9.5 గ్రేడ్ పాయింట్లతో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన సందర్భంగా పెండ్లిమర్రి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ వి. ప్రసాద్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఐ.యల్.న్ చంద్ర శేఖర్‌రావు, డాక్టర్ హరి ప్రసాద్, ఆర్థిక శాఖ విభాగాధిపతి యస్ .ప్రసన్న కుమార్‌లను విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులను సాధించేందుకు కృషి చేసినందుకు అభినందించారు.

# సి.జి.ఆర్ గణిత ప్రతిభా పరీక్షకు అనూహ్య స్పందన

### గణిత ప్రతిభా పరీక్షకు 312 మంది హాజరు







పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల లోని సత్రం బడి లో నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల 7,8,9,10వ తరగతుల విద్యార్థులకు ఆదివారం జరిగిన గణిత ప్రతిభా పరీక్షకు విశేష స్పందన లభించింది. మొత్తం 312 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరైనట్లు నిర్వాహక ప్రతినిధి ఎస్. దాదాపీర్ తెలిపారు.ఈ పరీక్షను పులివెందులకు చెందిన ప్రవాస భారతీయులు చాపాటి మధుసూదన రెడ్డి ప్రతి యేటా తమ తండ్రి, దివంగత ప్రధానోపాధ్యాయులు చాపాటి గంగిరెడ్డి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నారు. విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమానికి పట్టణ సి. ఐ నరసింహులు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితాన్ని ప్రత్యేక శ్రద్ధ తో నేర్చుకోవాలని, గణితం నేర్చుకున్నవారికి మిగిలిన అంశాలు అన్నీ సులువుగా ఉంటాయని, వారే పోటీ పరీక్షలలో విశేషంగా రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో చాపాటి గంగిరెడ్డి సతీమణి, పులివెందుల, లింగాల, వేముల మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పదవతరగతి లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో రావులకొలను, హిమకుంట్ల, వెలిదండ్ల విద్యార్థులు జోషిక, పురందేశ్వరి, అరుణ్ కుమార్ రెడ్డి నిలిచి నగదు బహుమతులు గెల్చుకున్నారు. 9వ తరగతి లో నల్లచెర్వుపల్లె, వేంపల్లి బాలుర పాఠశాల, నాగులగుట్టపల్లె, హిమకుంట్ల, బ్రాహ్మణ పల్లె, పెద్దకుడాల, రావులకొలను విద్యార్థులు మొదటి మూడు బహుమతులు గెల్చుకున్నారు. 8వ తరగతిలో రమణప్పసత్రం, యర్రగుడిపల్లి, పులివెందుల బాలికల పాఠశాల విద్యార్థులు మొదటి మూడు స్థానాలలో నిలిచారు. 7వ తరగతిలో పులివెందుల బాలికల పాఠశాల, తొండూరు, పెద్దకుడాల, కె.జి.బి.వి, వేముల విద్యార్థులు మొదటి మూడు స్థానాలలో నిలిచారు.ఇవే కాకుండా మొత్తంగా 53 బహుమతులు విద్యార్థులకు అందించడం విశేషం.

## మండల అభివృద్ధి అధికారి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: బీసీ కార్పొరేషన్ల లోన్లకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి మంగళవారం ఉదయం 10.30 నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండలంలోని బ్యాంకుల మేనేజర్ వారి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలియజేస్తున్నారు.. కావున అప్లై చేసుకున్న ప్రజలందరూ తప్పకుండా హాజరు కావాలని కోరుతున్నారు.

## రేపు బీసీ రుణాలకు ఇంటర్వ్యూలు



చెన్నూరు, మేజర్‌న్యూస్: చెన్నూరు మండలంలో బిసి కార్పొరేషన్ ద్వారా లోను కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి రేపు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు చెన్నూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.కిరణ్ మోహన్ రావు తెలిపారు. ఫిబ్రవరి 18న మంగళవారం ఉదయం 10:30 లకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం చెన్నూరు నందు సంబంధిత బ్యాంకు అధికారుల ఆధ్వర్యములో ఇంటర్వ్యూలు ఎదురిస్తున్నట్లు తెలిపారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరు హాజరు కావలసినదిగా కోరారు.ఇంటర్వ్యూకి వచ్చేటప్పుడు మీ వెంట ఆన్లైన్ దరఖాస్తు కాపీ,కుల ధృవీకరణ పత్రము,ఆదాయ ధృవీకరణ పత్రము,ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్,విద్యార్హత పత్రాలు రెండు జిరాక్స్ కాపీలు తీసుకొని రావాలని కోరారు.

## మూడు మండలాల వారు అప్రమత్తంగా ఉండాలి సీఐ ఎన్.వి.రమణ




లింగాల మేజర్‌న్యూస్: పులివెందుల రూరల్ సిఐ ఎన్.వి.రమణ మాట్లాడుతూ లింగాల మండలం, సింహాద్రిపురం, పులివెందుల, మండలాలలో ఈ మధ్యకాలంలో పులి కనిపిస్తుందని ప్రజలు చెబుతున్నారు. పులి ఉండడం వాస్తవమని ఈ మధ్యకాలంలో రామాపురం గ్రామంలో మగ పులి చనిపోవడంతో ఇంకా ఒక పెద్ద పులి రెండు పిల్లలు ఉన్నాయని నిర్ధారణ జరిగింది. రైతులు పొలాలలోకి వెళ్లే సమయంలో ఎవరైనా తోడుగా వెళ్లండి లేదంటే సౌండ్ కలిగేలా డబ్బా తీసుకొని డబ్బా మీద కొడుతూ సౌండ్ వచ్చేలా వెళ్లాలని, లేదా ఒక కట్టె లాంటిది తీసుకొని వెళ్లాలని, పులి ఆనవాలు ఏవైనా అడుగు జాడలు గాని ఇలాంటివి ఏవైనా కనిపిస్తే వెంటనే సంబంధించి పోలీసు వారికి గాని ఫారెస్ట్ అధికారులకుగానీ తెలపాలని వారు వివరించారు ఈ కార్యక్రమంలో లింగాల ఎస్సై మధుసూదన్ రావు పాల్గొన్నారు.

## గడ్డివాములు మోటార్ బైకులు దగ్ధం

### రెండు లక్షలకు పైగా నష్టం



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక పట్టణంలోగుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో గడ్డివాములు, రెండు మోటార్ బైకులు దద్దమైనట్లు బాధితుడు దూద్ పీర్ తెలిపారు. ఆదివారం రాయచోటి–పులివెందుల బైపాస్ రోడ్డు లో ఉన్న ఒక ప్రైవేట్ పెట్రోల్ బంక్ సమీపంలో ఈ ఘటన జరిగింది. బాధితుడు తెలిపిన వివరాలు మేరకు ఇలా ఉన్నాయి. గత నాలుగు సంవత్సరాలుగా బైపాస్ రోడ్‌లో వరి గెడ్డి వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. అయితే ఆదివారం ఉదయం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివాములకు నిప్పు పెట్టడంతో పెద్దగా మంటలు చెలరేగాయి. చుట్టుపక్కల ఉన్న స్థానిక ప్రజలు మంటలు పైకి ఎగసిపడడంతో గమనించి కేకలు వేశారు. వెంటనే ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించడంతో ఫైర్ ఇంజన్ సిబ్బంది సహకారంతో మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అప్పటికే గడ్డివాములతో పాటు పక్కనే పార్కు చేసిన రెండు మోటార్ బైకులు కాళీ బూడిద అయ్యాయి. దీంతో రెండు లక్షలకు పైగా నష్టం వాటిల్లదని బాధితుడు పేర్కొన్నారు. అధికారుల్లో స్పందించి జరిగిన సంఘటనపై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఆదుకోవాలని బాధితుడు కోరుకుంటున్నారు.

### గడ్డివాముల దగ్ధం బాధితుడికి ఆర్థిక సాయం అందేలా చూస్తాం టీడిపి మండల కన్వీనర్ సింగారెడ్డి రామముని రెడ్డి



గడ్డివాము, రెండు బైకులు దగ్ధం కావడం బాధాకరమని టిడిపి వేంపల్లి మండల కన్వీనర్ సింగారెడ్డి. రామమునిరెడ్డి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల ఉపాధ్యక్షుడు వీరభద్రతో కలిసి దగ్ధమైన గడ్డివాములను, బైకులను ఆయన పరిశీలించారు. బాధితుడు దూద్ పీర్‌తో మాట్లాడి ఘటన ఎలా జరిగిందన్న విషయాలను ఆయన తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా చూస్తానని ఆయన పేర్కొన్నారు.ఫైర్ అధికారులు సమయానికి వచ్చి మంటలు ఆర్పిన ఫలితం లేకుండా పోయిందని ఆయన పేర్కొన్నారు.

# పులివెందుల శ్రీ రంగనాథ స్వామి చరిత్ర పుస్తకావిష్కరణ



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందులలో కొలువైన మధ్యరంగ క్షేత్రంగా పేరుగాంచిన శ్రీ రంగనాథ స్వామి చరిత్ర పుస్తకాన్ని ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్‌రెడ్డి, ఈవో కొట్టే వెంకట రమణలు ఆదివారం ఆవిష్కరిం చారు. 1929లో కీ.శే.లగిశెట్టి వెంకటరమణయ్య రచించిన పులివెందుల చరిత్ర పుస్తకం ఆధారంగా సీనియర్ జర్నలిస్ట్ రచయిత అల్లం రంగనాయకులు రాయ ల్ తాను సేకరించిన చారిత్రక అంశాలను, మరిన్ని నూతన విషయాలను జత పరిచి నూతనంగా తీర్చిదిద్ది మళ్లీ పుస్తకాన్ని నూతనంగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పూలంగళ్ళ సర్కిల్ వద్ద ఉన్న శ్రీ రంగనాథ స్వామి కళ్యాణ మండపంలో ఆదివారం ఈ చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ సుధీకర్ రెడ్డి మాట్లాడుతూ పులివెందులకు మూలాధారమైన శ్రీ రంగ నాథ స్వామి వారి కథను ,అలాగే పులివెందుల చరిత్రను తెలియజేసే పుస్తకాన్ని రూపొందించిన రచయిత అల్లం రంగనాయకులు రాయల్ ను అభినందించారు. ఈ పుస్తకం తీసుకురావడానికి కృషిచేసిన కీర్తిశేషులు రచయిత లగిసేట్టి వెంక టరమణయ్య మనుమళ్లు అయినటువంటి లగిశెట్టి వెంకట వివేకానందమూర్తి, తోటంశెట్టి జనార్దన్ బాబులను, శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగ నాయకులను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు లగిశెట్టి వెంకటరమణయ్య గారి మనుమడు లగిశెట్టి వివేకానందమూర్తి దంపతులు శ్రీ రంగనాథ స్వామి వారికి ఉత్సవ విగ్రహాలకు వెండి నామాలను బహుకరించారు. కార్యక్రమాల్లో ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణరాజ్ శర్మ, చల్ల నారాయణస్వామి, చల్లా చంద్రశేఖర్ నాయుడు, మాజీ చైర్మన్ పద్ధతి నారాయణ, ఆలయ పాలకమండలి సభ్యులు మాధవాచారి, మల్లికార్జున శెట్టి, సీనియర్ జర్నలిస్ట్ ఓం ప్రకాష్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# రేపు బీసీ రుణాలకు ఇంటర్వ్యూలు

**ఆన్‌లైన్ దరఖాస్తు ఫారంతోపాటు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలి ఎంపిడివో రఘురాం.**



వల్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బిసి కార్పొరేషన్ ద్వారా రుణం కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి రేపు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు వల్లూరు మండల పరిషత్ అభి వృద్ధి అధికారి రఘురాం తెలిపారు. ఫిబ్రవరి 18న మంగళవారం ఉదయం 10:30 లకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వల్లూరు నందు సంబంధిత బ్యాంకు అధికారుల ఆధ్వ ర్యంలో ఇంటర్వూలు నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరు హాజరు కావాలని తెలిపారు. ఇంట ర్వ్యూకి వచ్చేటప్పుడు మీ ఆన్‌లైన్ దరఖాస్తు కాపీ, కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము, ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్, విద్యార్హత పత్రాలు రెండు జిరాక్స్ కాపీలు, ఒరిజినల్ కాపీలను తీసుకొని రావాలని ఎంపిడివో తెలిపారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను పరామర్శించిన ఎమ్మెల్సీ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరు మామిళ్ల మండలంలోని సూరిశిద్దుపల్లె గ్రామం లో మాజీ సర్పంచ్ గుడ్లవీటి కృష్ణయ్య, గు డ్లవీటి రామయ్య ఇరు వురు ఇటీవల అనారో గ్యానికి గురయ్యారు. ప్రస్తుతం వారు చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి అనంతరం వారి ఆరోగ్య పరిస్థితు లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, వైస్ ఎంపీపీ రాజశేఖర్,టేకురుపేట సర్పంచ్ రమ ణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, బాల్ రెడ్డ, ఉప సర్పంచ్ రామయ్య,జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమోన్మాది గణేష్‌కు ఉరిశిక్ష వేయాలి

**డివైఎఫ్ఐ డిమాండ్**



జమ్మలమడుగు మేజర్ న్యూస్:ప్రభుత్వాలు మారినా మహిళల మీద దాడులు ఆగలేదని, మహిళల భద్రతకున్న చట్టాలు కఠినంగా అమలు చేయాలని అన్నమయ్య జిల్లా లో గాయత్రి ముఖం మీద యాసిడ్, కత్తి తో దాడి చేసిన ప్రేమోన్మాది గణేష్‌ను ఉరి తీయాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ డిమాండ్ చేశారు.ఆదివారం జమ్మలమడుగులో స్థానిక ఎన్జీవో కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో మహిళలకు పసిపిల్లల నుండి పండు ముసలి దాకా ప్రతి గంటకు 17 మంది మీద హత్యాచారం మానభం గం హత్య లైంగిక వేధింపులు తీవ్రతరం అవుతున్నాయని వాటిని అదుపు చేయాల్సిన ప్రభుత్వాల అలసత్వం వలన మరిన్ని దాడులు జరగడమే కార ణం అన్నారు. ఇదే దుస్థితి కొనసాగితే మహిళలను మ్యూజియం లో చూసే పరిస్థితి వస్తుందన్నారు. మరోవైపు మహిళలకు రక్షణ ఇవ్వలేని ప్రభుత్వాలు జనాభాను పెంచండి ఆదేశాలు ఇవ్వడంసరైనది కాదన్నారు. ప్రేమికుల దినో త్సవ రోజున గణేష్ చర్య ప్రేమతో చేసింది కాదని ఉన్మాదమేనని, ఉన్మాదల కు సొసైటీ లో చోటు లేదని , అతన్ని అరెస్ట్‌తో సరిపెట్టకుండా మరో ఉన్మా ది తయారుగాకుండా ఉరిశిక్ష వేయాలని కోరారు.ఈ సమావేశంలో పట్టణ నాయకులు సురేంద్ర రెడ్డి,ఇసాక్ పాల్గొన్నారు.

# లింగాలలో బీసీ,ఓబిసి రుణాలకు ఇంటర్వ్యూలు

లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బీసీ, ఓబిసి రుణాలకు దరఖాస్తు చేసిన వారు 19వ తేదీ బుధవారం 10:30 గంటలకు ఎంపీడీవో ఆఫీసు నందు బీసీ, ఓబిసి రుణాలకు దరఖాస్తు చేసిన వారికి ఇంటర్వ్యూలు ఉంటాయని కావున ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి తప్పకుండా రావాలని ఎంపీడీవో శ్రీనివా సరెడ్డి తెలిపారు.

# పరిశుభ్రత అందరి భాద్యత

**యు.సి.ఐ.యల్ జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్**



వేముల, మేజర్‌న్యూస్ : స్వచ్ఛతా పక్షోత్సవాలలో భాగంగా యురేనియం కార్పొరేషన్ అఫ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆద్వర్యం లో ఆదివారం ప్రాజెక్టు పరిసర గ్రామమైనటువంటి తుమ్మలపల్లె లో స్వచ్ఛతా పక్షోస్తవాలను ప్రాజెక్టు జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్ ప్రారంభించటం జరిగింది. ఈ పక్షోస్తవాలలో భాగంగా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని నిర్ణయించారు. యు.సి.ఐ.యల్ జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పరిశుభ్రత అందరి బాధ్యత అన్నారు మరియు పరిశుభ్రత గురించి ప్రజలకు వివరించారు. ఇందులో భాగంగా యు.సి.ఐ.యల్ అధికారులు ప్రజలతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం చిపుర్లు చేతపట్టి పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడం జరిగింది. తుమ్మలపల్లె గ్రామ ప్రజలు మరియు సర్పంచ్ విజ్ఞప్తి మేరకు మబ్బుచింతల పల్లి వాగు ను శుభ్రం చేయడం జరిగింది. ఈ విధంగా అన్ని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరడం జరిగింది. ప్రజల విజ్ఞప్తి మేరకు మరిన్ని పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు .ఈ కార్యక్రమాలు ఫిబ్రవరి 16 వ తేది నుండి 28 వ తేది వరకు కొనసాగుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్, మైన్ ఏజెంట్ కిషోర్ భగత్, డి.జి.యం మతివనన్, సి.యస్.ఆర్ అధికారి డాక్టర్ నవీన్ కుమార్ రెడ్డి, దినేష్ కన్నన్, విపిన్ శర్మ, అంజాద్ అలీ, రవిశంకర్, యశ్వంత్, తారక్, సి.యస్.ఆర్ కో-ఆర్డినేటర్ గంగిరెడ్డి, గ్రామ సర్పంచ్లు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# కడపలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ కోసం టిడిపి నేత శ్రీనివాసరెడ్డికి వినతి



కడప సిటి, మేజర్‌న్యూస్ : ప్రజాదర్బార్ కార్యక్రమంలో శనివారం టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,కడ ప నియో జకవర్గం ఎమ్మెల్యే మాధ వ రెడ్డికి కడప పాస్టర్లు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కచ్చితంగా క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ కోసం నా వం తుగా కృషి చేస్తానని హామీ ఇచ్చా రు.ఇచ్చిన మాట ప్రకారం క్రిస్టియన్ కమ్యూనిటీ హాలుకు బడ్జెట్ కేటా యింపులు, స్థలం సేకరణ, త్వరగా ఏర్పాటు చేయునట్లు ఆయన తెలి పారు.ఈ కార్యక్ర మంలో పాల్గొన్న కడప నగరంలోని పాస్టర్లు మల్లెం విజయభాస్కర్, బిషప్ దేవన్న, పాస్టర్ కస్తూరి సుధాకర్,పాస్టర్ కే. డేవిడ్ రాజు,పాస్టర్ చార్లెస్ విజయ్ కుమార్,పాస్టర్ రాజన్న, పాస్టర్ విజయ శేఖర్, జోసెఫ్,సత్యమయ్య అమర్నాథ్,బ్రదర్ వినయ్, పి విజయ్ కుమార్, జాన్సన్, పాస్టర్ విజయ్,పాస్టర్ సందీప్ రాజు, అలెక్స్ సురేష్,సిస్టర్ అమ్ములు బ్రదర్ ఆగస్టీన్ బ్రదర్ సిల్వన్ కిషోర్ బ్రదర్ ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

# పవిత్ర పుణ్యక్షేత్రమైన పుష్పగిరిలో అన్నదానం



వల్లూరు మేజర్ న్యూస్ : రెండవ దక్షిణ కాశీగా పేరుగాంచిన పుణ్యక్షేత్రమైన పుష్పగిరిలో దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు, ఈవో శ్రీనివాసులు, ఏటూరు రామచంద్రారెడ్డి, ఆకుల వెంకటసుబ్బయ్యలు అన్నదానం ప్రారంభించారు, ఈ సందర్భంగా ఈవో శ్రీనివాసులు మాట్లాడుతూ మహా పుణ్యక్షేత్రమైన పుష్పగిరిలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, వైద్యనాథేశ్వర స్వామి, కామాక్షి అమ్మవార్ల దర్శనం కొరకు జిల్లా నుంచి కాకుండా ఎక్కడెక్కడ నుంచో వస్తున్న భక్తుల కొరకు దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా అన్నదానం పెట్టడం జరిగిందన్నారు, అలాగే పుష్పగిరి పుణ్యక్షేత్రంలో భక్తులు ఎవరైనా, దేవస్థానం అభివృద్ధి కొరకు గాని , అన్నదానం కొరకు గాని ఎటువంటి కానుకలు ఇవ్వదలుచుకున్న కచ్చితంగా రసీదు పొందాలని తెలిపారు, స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో చల్ల సునీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 19వ తేదీన బీసీ కాపు రుణాలపై ఇంటర్వ్యూలు



కలసపాడు మేజర్ న్యూస్ :కలసపాడు మండల పరిధిలోని బీసీ కార్పొరేషన్ పరిధిలో అందించనున్న రాయితీ రుణాలకు ఈనెల 19వ తేదీన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మహబూబ్ బీ ఒక ప్రకటనలో తెలియజేశారు దరఖాస్తుదారులు ఇంటర్వ్యూ దరఖాస్తు తో పాటు నిర్దేశించిన ధ్రువీకరణ పత్రాలను కుల ధ్రువీకరణ పత్రము ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ ప్రతి కాపీ రెండు సెట్లు తీసుకురావాలని ఆమె తెలియజేశారు

# భక్తుల కొంగు బంగారం పొలతల మల్లి కార్జునుడు

**మహాశివరాత్రికి చురుగ్గా సాగుతున్న ఏర్పాట్లు.**

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్న ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి**

కడప సిటీ, మేజర్‌న్యూస్ : రాయలసీమ జిల్లాలలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలలో ఒకటైన క్షేత్రం పొలతల కడప జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రాల్లో పొలతల క్షేత్రం ముఖ్యమైనది. కార్తీక మాసం మాఘమాసంలో నిత్యం భక్తులతో కిటకిటలాడుతుంటుంది. మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 24వ తేదీ నుంచి మూడురోజుల పాటు పార్వతి సమేత మల్లికార్జునస్వామిని భక్తులు విశేషంగా దర్శించుకుంటారు. భక్తుల శివ నామస్మరణతో పొలతల క్షేత్రం మార్మోగనుంది. పెండ్లిమరి మండల పరిధిలోని గంగనపల్లె పంచాయతీ శేషాచల పర్వత శ్రేణుల్లోని పాలకొండల్లో మల్లికార్జునస్వామి కొలువై ఉన్నాడు. స్వామివారు భక్తుల కోరికలు తీరుస్తూ కొంగుబంగారంలా విరాజిల్లుతున్నాడు. ప్రతి ఏడాది మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర నలుమూల నుంచే కాకుండా కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చి స్వామి, అమ్మవార్లతో పాటు అక్కదేవతలు, బండెన్న స్వామిని దర్శించుకుంటారు. పొలతల క్షేత్రం ప్రత్యేకత ఏమిటంటే ఎక్కడా లేని విధంగా పార్వతీ సమేత మల్లికార్జునుడితో పాటు అక్కదేవతలు, బండెన్న, వినాయక, సుబ్రమణ్యస్వాములు ఇక్కడ పూజలందుకుంటారు.







### పొలతలకు చేరే మార్గం.

పొలతల ఆలయానికి వెళ్లేందుకు ప్రతి సోమవారం కడప ఆర్టీసీ బస్టాండు నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతారు. కడప నుంచి రాయచోటి రోడ్డులోని మూలవంక మీదుగా రోడ్డు మార్గన 22 కిలోమీటర్ల దూరం ప్రయాణించి పొలతల చేరుకోవచ్చు. పులివెందుల వైపు నుంచి వచ్చేవారు కడప-పులివెందుల రోడ్డులోని వెల్లటూరు గ్రామం వద్ద ఆర్చీ వద్ద నుంచి తిప్పిరెడ్డిపల్లె మీదుగా ఈ క్షేత్రం చేరుకోవచ్చు. గతంలో రోడ్డు సరిగా ఉండేది కాదు ఇప్పుడు తారు రోడ్డు వేశారు మధ్యలో కొంత వరకు ఘాట్ రోడ్డు ఉంది లారీలు బస్సులు ఆటోలు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కడప, పులివెందుల, రాయచోటి, ప్రొద్దుటూరు, కదిరి ప్రాంతాల నుంచి దాదాపు 300 ప్రత్యేక బస్సులను ఆర్టీసీ వారు నడుపుతారు.

### పొలతల స్థల పురాణం

లోక కల్యాణార్థం శివపార్వతులు ఆకాశ మార్గాన సంచరిస్తూ పొలతల క్షేత్రంలో కాలు మోపగా అక్కడ కొంత భూమి కుంచించుకుపోయింది. ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశంలో కాలు మోపగా అక్కడ ఓంకార శబ్ధంతో గంధ శిలలు ప్రత్యక్షమయ్యాయని చెబుతారు. ఈ శిలలు చాలా కఠినంగా పులి తల మాదిరిగా ఉండడంతో మొదట పులితలగా ప్రసిద్ధి చెంది, కాలక్రమేణా పొలతలగా మారింది.

### ఇక్కడి విశేషం

సీతమ్మ రాకను అన్వేషిస్తూ రామలక్ష్మణులు పొలతల క్షేత్రానికి చేరుకున్నారు. కోనేటిలో స్నానమాచరించి శివుడిని దర్శించి పునీతులయ్యారని పురాణాలు చెబుతున్నాయి. ఆ తరువాత కాలంలో పాండవులు తమ వనవాస కాలంలో అర్జునుడు కంద మూలాలు, మల్లెలతో పూజించినందున మల్లికార్జునుడుగా మారారని పురాణ ఇతిహాసం. ప్రముఖ శైవ క్షేత్రం పొలతలలో ప్రాచీన యుగానికి చెందిన మూడు శిలా శాసనాలు బయటపడ్డాయి ఇవి క్రీస్తు శకం 16వ శతాబ్దానికి చెందినవిగా పురావస్తు శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు ఆలయాల పునరుద్ధరణ పనులు చేస్తుండగా ఇవి బయటపడినట్లు తెలిపారు తాళప్రత్త గ్రంథ పరిశోధకులు ముని కుమార్ రెడ్డి కొలతల సందర్శించి శిలా శాసనాలను పరిశీలించారు ఈ శాసనాలు పరిశోధనకు మైసూరులోని భారత పురావస్తు శాఖ ఏపిగ్రఫీ డైరెక్టర్ ఆచార్య మునిరత్నం రెడ్డి పంపినారు. ఈ శాసన ఆధారాలు సమగ్ర అధ్యయన అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆలయ అధికారులు తెలిపారు.

### అక్కదేవతల చరిత్ర

ఈ క్షేత్రంలో ఏడుగురు అక్కదేవతలు పెద్దవార మలమ్మ, చిన్నవార మల్లమ్మ, నాగమునెమ్మ, దేవకన్యక, మల్లమ్మ, సూర్యగన్యక, చంద్ర కన్యక, వారి అన్న పులి బండెన్న నిత్యం స్వామివారికి పూజలు చేస్తుండేవారు. ఇక్కడి కోనేటిలో మహిళలు మునిగి తడి వస్త్రంతో ప్రార్థిస్తే భూత ప్రేత పిశాచాలు దగ్గరకు రావని, సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం. అలాగే అక్కదేవతల గుడి వెనుక ఉన్న ఉల్లంజి వృక్షానికి ఊయల కట్టి సంతాన ప్రాప్తి కోసం ప్రార్థిస్తారు. గుడి వెనుక భాగంలో ఉన్న బావిలో నీరు తాగితే రోగగ్రస్తులకు ఆరోగ్యం సిద్ధిస్తుందనే నానుడి ఉంది.

### పులి బండెన్న

రాక్షస జన్ముడు పులి బండెన్న స్వామి అక్కదేవతల గుడి వెనుక వైపు కొలువై ఉన్నాడు. విశేషమేమంటే ఇక్కడ జంతుబలులు ఇస్తుంటారు. కేవలం స్వామి సమీపంలోనే వండుకుని తినాలి. ఇక్కడ నుంచి బయటికి ఏమీ తీసుకుపోకూడదు. కొబ్బరి చిప్పలు, మాంసం అన్నీ అక్కడే తినాలి. బండెన్న ఆలయానికి మహిళలు రావడం నిషేధం.మాంసాన్ని మహిళలు ముట్టుకోకోకూడదు.

### నిత్యాన్నదాన క్షేత్రం ఓ ప్రత్యేకత

ఆలయానికి దిగువ భాగాన కాశిరెడ్డి నాయన విగ్రహం ప్రతిష్ఠించి నిత్యాన్నదాన సత్రాన్ని నిర్మించి పది సంవత్సరాలుగా భక్తులకు అన్నదానం చేస్తున్నారు. 1960లో కాశిరెడ్డి నాయన ఈ పొలతల క్షేత్రాన్ని దర్శించారని, ఇక్కడ శివునికి ప్రత్యేక పూజలు చేశారని చరిత్రకారులు చెబుతున్నారు. ఒక్క మహాశివరాత్రి రోజునే దాదాపు రెండు లక్షల మంది భక్తులకు అన్నప్రసాదం అందించడం విశేషం. కళ్యాణం స్వామి వారి ఊరేగింపు. శివరాత్రి పర్వదినాన పార్వతి పార్వతి మల్లికార్జునుడు కళ్యాణం భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరుగుతుంది. కళ్యాణం తర్వాత స్వామివారిలో రాత్రి ఊరేగింపు మెరవని కార్యక్రమంలో భక్తుల కోలాటాలు చెక్కభజనలు మంగళ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా స్వామివారి మెరువని కార్యక్రమం ఆలయ అధికారులు నిర్వహిస్తున్నారు. చురుగ్గా సాగుతున్న మహాశివరాత్రి ఏర్పాట్లు. మహాశివరాత్రి కొలతలకు లక్షలాదిమంది భక్తులు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వస్తున్నారని అంచనా వేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని ఆలయ అధికారులు చెబుతున్నారు ముఖ్యంగా మౌలిక వసతులు త్రాగునీరు రోడ్లు డ్రైనేజీ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసు రెవెన్యూ వైద్య ఆరోగ్యశాఖ ఆలయ అధికారులు సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు.

# అవినీతి అధికారుల పై మండిపడ్డ

## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

**అవినీతి చేస్తే నేనే స్వయంగా ఏసీబీకి పట్టిస్తా**

మైదుకూరు, మేజర్‌న్యూస్ : పేద ప్రజలకు సేవచేయడానికే తనను ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా అధికారుల అవినీతిపై బాధితులు నన్ను ఆశ్రయిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం అంతులేని అవినీతి చేసి వైసిపి పార్టీ 11 సీట్లకు పరిమితమైందని పేర్కొన్నారు. కొందరు అధికారులు బాగా పనిచేస్తున్నారు. మరికొందరు మాత్రమే అవినీతికి పాల్పడుతున్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. అవినీతి అధికారులకు మీడియా ద్వారా ఇదే ఫైనల్ వార్నింగ్ అని హెచ్చరించారు. అధికారులకు జీతం వస్తేనే కుటుంబం సంతోషంగా ఉంటుందని అవినీతి కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు జరుగుతుందన్నారు. నా నియోజకవర్గంలో నేను అవినీతి చేయను,అధికారులు అవినీతికి పాల్పడితే ఒప్పుకునేది లేదన్నారు. రెవిన్యూ ,పోలీస్, హెల్త్, హౌసింగ్, విద్యుత్ ,పంచాయతీ రాజ్, ఎక్సైజ్ ,ఇరిగేషన్ ,ఆర్డబ్ల్యూఎస్ ,మున్సిపల్ ,రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని తెలిసింది వారికీ ఇదే నా చివరి హెచ్చరిక అన్నారు. అవినీతికి పాల్పడితే లంచం అడిగిన ప్రజల ద్వారానే ఏసీబీకి పట్టిస్తానన్నారు. చౌక దుకాణ డీలర్లు బ్యాక్లాగ్ ఉన్నప్పుడు బియ్యాన్ని ఎందుకు తీసుకున్నారన్నారు. ప్రజలకు పూర్తిస్థాయిలో బియ్యాన్ని సరఫరా చేయాలి, లేదంటే డీలర్లను తొలగిస్తామన్నారు. అధికారులు అంటే నాకు అమితమైన అభిమానం.. అవినీతికి పాల్పడవద్దని చెబుతున్నా జాగ్రత్తగా ఉండండని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, బి.ఎన్. శ్రీనివాసులు, ధనపాల జగన్ తదితరులు పాల్గొన్నారు.



# శివపార్వతుల కళ్యాణానికి ప్రతి ఇంటికి ఆహ్వానం

చక్రాయపేట మేజర్‌న్యూస్: శ్రీ వెంకటేశ్వర రాచరాయ స్వామి ఆలయాల ప్రాంగణంలో మహాశివరాత్రి నాడు ఒకే వేదికపై జరిగే శివపార్వతుల మరియు లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణానికి ఇంటింటికి వెళ్లి ఆహ్వానం పలికే కార్యక్రమాన్ని సోమవారం నుంచి ప్రారంభిస్తున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ మోపూరి రామాంజనేయరెడ్డి తెలిపారు మండలంలోని ప్రతి గ్రామంలోనూ శివపార్వతులు లక్ష్మీ వెంకటేశ్వర ఉత్సవ విగ్రహాలతో కూడిన పంచే కళ్యాణి రథం వెంట వెళ్లి ప్రతి గడపకు ఆహ్వాన పత్రికలను అందజేస్తామని రథయాత్ర వెంబడి భజనలు కోలాటం వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తి భావం పెంపొందించేలా కార్యక్రమం జరుగుతుందని చెప్పారు ఈ కళ్యాణం వేడుకకు మండలంలోని ప్రతి హిందూ బంధువు హాజరై శివపార్వతులు లక్ష్మీ వెంకటేశ్వర్ల కృపకు పాత్రులు కావాలని కోరనున్నట్లు చెప్పారు అనంతరం శ్రీ వెంకటేశ్వర రాజరాయ స్వామి ఆలయాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం బండలాగుడు పోటీలు వంటి కార్యక్రమాలు కూడా ఉంటాయని ఆయన తెలిపారు కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్లు చక్రపాణి రెడ్డి ఓబులరెడ్డి హరినాథరెడ్డి కమిటీ సభ్యులు రంగారెడ్డి దస్తగిరి రెడ్డి పెంచలయ్య ఈశ్వరయ్య నరసింహులు రమణారెడ్డి తో పాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## పులి అడుగుజాడలు గుర్తించిన వాసుదేవ రెడ్డి



లింగాల మేజర్ న్యూస్ : లింగాల మండలంలో పలు గ్రామాలలో అదిగో పులి ఇదిగో పులి అంటున్న కూడా అటవీ అధికారులు మాత్రం అది మునుగుపిల్లి, ఐనా, అని రకరకాలుగా మభ్యపెడుతున్నారు. కానీ ఇటీవలే రామాపురం గ్రామంలో తోటలో పందులకు కరెంటు పెట్టి పులి చనిపోవడంతో పులి ఖచ్చితంగా లింగాల మండలం, సింహాద్రిపురం, ఇటీవల పులివెందుల ప్రాంతంలో కూడా తిరుగుతున్న అటవీ అధికారులు మాత్రం ఎటువంటి చలనం కూడా అటవీ అధికారులు పట్టించుకోవడం లేదు, ఆదివారం పులి అడుగుజాడలు. లింగాల మండల గ్రామంలో పులి అడుగుజాడలు కనిపించాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. లింగాల గ్రామంలో చౌడమ్మ చేలు అనే పొలాల్లో కనిపించాయని రైతులు తెలిపారు. ఒక పెద్ద పులి 2 చిన్న పులి పిల్లలు అడుగుజాడలు కనిపించాయని రైతులు తెలిపారు. లింగాల గ్రామానికి చెందిన వాసుదేవ రెడ్డి అనే రైతు పొలం లోని అరటి తోటలో అడుగుజాడలు కనిపించాయని రైతు అన్నారు. ఫారెస్ట్ అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకుని పులి అడుగుజాడలు గుర్తించి వాటిని అందించాలని రైతులు కోరుతున్నారు. రైతులు తోటల పొలాలలో పూర్తిగా అరటి తోటలో ఉన్నందున రైతుల భయాందోళనలకు గురవుతున్నారు.

## 12 మంది జూదారులపై కేసు నమోదు

### ఎస్సై రంగారావు



వేంపల్లి, మేజర్‌న్యూస్:మండల పరిది లోని నాగురు సమీపం లో జూదం ఆడుతున్న 12 మంది పై కేసు నమోదు చేసినట్లు వేంపల్లి ఎస్సై రంగారావు తెలిపారు.పక్క సమాచారం తో జూద స్థావరాల పై తమ సిబ్బంది తో కలసి దాడులు నిర్వహించామని ఎస్సై రంగారావు అన్నారు.చట్ట వ్యతిరేక కార్యలాపాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు.క్రికెట్ బెట్టింగ్‌లు, పేకాట నిర్వాహకులపై ప్రత్యేక నిఘా ఉంచమని ఆయన అన్నారు

## జూనియర్ సివిల్ జడ్జి లావణ్య బదిలీ

### ఘనంగా సన్మానించిన బార్ కౌన్సిల్ అసోసియేషన్ సభ్యులు



కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం జూనియర్ సివిల్ కోర్టు లో న్యాయమూర్తిగా పనిచేస్తున్న లావణ్య బదిలీ అయిన ప్రాంతంలో కూడా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కమలాపురం బార్ కౌన్సిల్ అసోషియేషన్ అధ్యక్షుడు పుష్పరాజు, న్యాయవాదులు మహేశ్వరెడ్డి, రవీంద్రప్రసాద్, గురవయ్య తెలిపారు . కమలాపురం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తిగా ఉన్న లావణ్య, నరసరావుపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతిపై వెళుతున్న సందర్భంగా ఆదివారం కోర్టు ఆవరణంలో బార్ అసోషియేస్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మెమెంటోలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 18 నెలల పాటు , నిబద్ధతతో పని చేసి న్యాయపరమైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారన్నారు. న్యాయమూర్తితో పాటు ఆమె కుటుంబ సభ్యుల సంపూర్ణ ఆరోగ్యం, ఆపైశ్వరాలతో వర్ధిల్లాలని ప్రార్ధిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నారాయణరెడ్డి, రామచంద్రుడు, రెడ్డెయ్య, మహేశ్, ప్రశాంత్ రెడ్డి. ఉదయ్ కిరణ్. శివ. కోరు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకృష్ణదేవరాయలు గొప్ప పరిపాలనాధ్యక్షుడు

### మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ భాష, నగర్ మేయర్ సురేష్ బాబు
### ఘనంగా శ్రీకృష్ణదేవరాయల 534 వ జయంతి వేడుకలు



కడప, మేజర్‌న్యూస్ : స్థానిక నగరంలోని శ్రీకృష్ణదేవ రాయ సర్కిల్ (కృష్ణ థియేటర్) వద్ద శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహం వద్ద జయంతి వేడుకలను వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట కృష్ణల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, కడప నగరం కే.సురేష్ బాబు పాల్గొని శ్రీ శ్రీ కృష్ణ దేవరాయల విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల 534 వ జయంతిని పురస్కరించుకొని ఆయనకు ఘన నివాళర్పించడం జరిగిందన్నారు. దక్షిణ భారతదేశ చరిత్రలో మధ్యయుగ రాజుల్లో శ్రీకృష్ణదేవరాయలు మహా కీర్తి శాలిని పేర్కొన్నారు. ఆయన పరిపాలనలో పేద బడుగు బలహీన వర్గాల వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తూ మంచి పరిపాలకుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. అలాంటి రాజనీతిజ్ఞుడు, సాపిాతీ సమారంగణ సార్వభౌముడు తెలుగు భాష కోసం పాటుపడటం మనకెంతో గర్వకారణమన్నారు. అంతే కాకుండా తన పరిపాలనలో వ్యవసాయానికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి చెరువులు, కుంటలను తవ్వించడం, గొలుసుకట్టు కాల్వల నిర్మాణం ద్వారా వ్యవసాయాన్ని ప్రోత్సహించి దక్షిణ భారత దేశంలో కరువు లేకుండా చేసి దేశవ్యాప్తంగా ప్రపంచ చరిత్రలో ఖ్యాతి గడించారన్నారు. శ్రీ కృష్ణ దేవరాయలు అనేక రకాలుగా ప్రజలకు సేవలంచింది ఆదర్శంగా నిలిచిన ధీరుడన్నారు. తెలుగుఖ్యాతిని దేశ వ్యాప్తంగా కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా వ్యాపింప చేసిన ఉన్నతమైన వ్యక్తి అని అన్నారు. అదే విధంగా దేశభాషలందు తెలుగు లెస్స అని చాటి చెప్పిన మహానుభావుడని అన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చిన తెలుగు ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించారన్నారు. ఆయన పరిపాలనలో ప్రజలందరూ సుఖశాంతులతో మెలిగారన్నారు. శ్రీకృష్ణదేవరాయల సేవలను స్మరించుకుంటూ మనమంతా ఆయన అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మలకుంట శివశంకర్, అమరప్ప, రాము,యానాదయ,కడప డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, కార్పొరేటర్లు ఐస్క్రీమ్ రవి, మహమ్మద్ షఫీ, మల్లికార్జున కిరణ్, బసవరాజు, శ్రీరంజన్ రెడ్డి, రామచంద్రయ్య, రామ్ లక్ష్మణ్ రెడ్డి,లక్ష్మయ్య, జిలాన్, ఆరీఫ్, రెడ్డి ప్రసాద్, గంగరాజు,బాలకొండయ్య,నాయకులు దాసరి శివ, తోటా కృష్ణ, దేవి రెడ్డి ఆదిత్య, రమేష్ రెడ్డి, సుదర్శన్ రాయల్, భాస్కర్, రామ్మోహన్ రెడ్డి, వెంకట్ సుబ్బయ్య, జయచంద్రారెడ్డి, కంచుపాటి బాబు,అబ్దుల్ రఫ్,అబ్దుల్ సుభాన్, అమరేశ్వర్ రెడ్డి,రమేష్, అర్జున్, బాదుల్లా, రాయల్ బాబు, గులాం గౌస్, శంకరాపురం సింధు, సాయిబాబా, ఎం రాజగోపాల్, విజయ్ గౌడ్,మురళి, శ్రీరాములు,బన, ఎల్లారెడ్డి,గురు ప్రసాద్, ఆమంచి రాజేష్,మహిళా నాయకురాలు టి పి సుబ్బమ్మ పత్తి రాజేశ్వరి, మరియలు, రత్నకుమారి, ఉమామహేశ్వరి, స్వర్ణకుమారి, మల్లేశ్వరి, మేరీ, రామలక్ష్మమ్మ, సుజిత, శ్వేత, శివమ్మ, నాయకులు,పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు..

# శ్రీకృష్ణదేవరాయలు గొప్ప పరిపాలనాధ్యక్షుడు

### ఘనంగా శ్రీకృష్ణదేవరాయల 534 వ జయంతి వేడుకలు – టిడిపి రాష్ట్ర కాపు నాయకులు నీలం నరేంద్ర.



కడప, మేజర్‌న్యూస్ : స్థానిక నగరంలోని శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ (కృష్ణ థియేటర్) వద్ద శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహం వద్ద జయంతి వేడుకలను కమలాపురం టిడిపి రాష్ట్ర కాపు నాయకుడు నీలం నరేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమరప్ప, హరి ప్రసాదు, టింబర్ డిపో శ్రీనివాసులు, శ్రీనివాసులు, పాల్గొని శ్రీ శ్రీ కృష్ణ దేవరాయల విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గంలోని బలిజ కుటుంబం అభివృద్ధి లక్ష్యంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మా పెద్దాయన పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి ల ఆశీస్సులతో పనిచేయడం జరుగుతుందన్నారు. అలాగే శ్రీకృష్ణదేవరాయల 534 వ జయంతిని పురస్కరించుకొని ఆయనకు ఘన నివాళర్పించడం జరిగిందన్నారు. దక్షిణ భారతదేశ చరిత్రలో మధ్యయుగ రాజుల్లో శ్రీకృష్ణదేవరాయలు మహా కీర్తి శాలిని పేర్కొన్నారు. ఆయన పరిపాలనలో పేద బడుగు బలహీన వర్గాల వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తూ మంచి పరిపాలకుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. అలాంటి రాజనీతిజ్ఞుడు, సాహితీ సమారంగణ సార్వభౌముడు తెలుగు భాష కోసం పాటుపడటం మనకెంతో గర్వకారణమన్నారు. అంతే కాకుండా తన పరిపాలనలో వ్యవసాయానికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి చెరువులు, కుంటలను తవ్వించడం, గొలుసుకట్టు కాల్వల నిర్మాణం ద్వారా వ్యవసాయాన్ని ప్రోత్సహించి దక్షిణ భారత దేశంలో కరువు లేకుండా చేసి దేశవ్యాప్తంగా ప్రపంచ చరిత్రలో ఖ్యాతి గడించారన్నారు. కాపు, బలిజ నాయకులు,పార్టీ కార్యకర్తలు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్, స్వచ్ఛ దివాస్ పై ప్రతిజ్ఞ



కలసపాడు మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కలస ్పాడు లోని శనివారం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంమరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు స్కూల్ పిల్లలు బాల బలికలుతో ర్యాలీ చేపట్టి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమము గురించి డాక్టర్ ఎన్ సి శైలజ, డాక్టర్ కంభంపాటి సాయి తేజ, మెడికల్ ఆఫీసర్ వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు మరియు ప్రతిజ్ఞ నిర్వహించారు, అలాగె కలసపాడు ప్రాదమిక అరోగ్య కేంద్రం, కలసపాడుసెంటరు మరియు బాల బాలికల ఉన్నత పాఠశాలందు స్వచ్ఛ ఆంధ్ర సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు,మరియు స్కూలు పిల్లలతో ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు కార్యక్రమము నిర్వహించారు, వారికి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, సుశీలమ్మ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హాస్పటల్ ఓపి సిబ్బంది , ల్యాబ్ టెక్నిషియన్, ఫార్మసీట్ ఏఎన్ఎం లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఎఫ్ఎన్ ఓ,ఆశా కార్యకర్తలు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జయరాం రెడ్డిని పరామర్శించిన రితీష్ రెడ్డి



కాశినాయన, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలంలోని కృష్ణం పల్లె గ్రామానికి చెందిన కొండా జయరాం రెడ్డి పెరాలసిస్ రావడంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఆయన స్వగృహానికి వచ్చిన విషయం తెలుసు కున్న బద్వేల్ నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త రితేష్ కుమార్ రెడ్డి ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆయన ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.. అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ టిడిపి నాయకుడు కొండా కృష్ణారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## సోషియాలజీలో అరుణకుమారికి డాక్టరేటు ప్రదానం



కడప, మేజర్‌న్యూస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సోషియుల విభాగం పరిశోధక విద్యార్థిని ఐ. అరుణ కుమారి కి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. యునివర్శిటీలోని సోషియులజి విభాగానికి చెందిన విశ్రాంతి అధ్యాపకులు యమ్. హనుమంతరావు పర్యవేక్షణలో 'హెల్త్ కేర్ యిన్ ఆంధ్రప్రదేశ్ ఎ కేస్ ప్రదీసిస్ ఆరోగ్యశ్రీ ద్రోణమ్ యిన్.వై.యస్.ఆర్. డిస్ట్రిక్ట్" అను అంశంపై పరిశోధన గ్రంధాన్ని యునివర్సిటీ కి సనుర్పించి నట్లు తెలిపారు. యిందుకు గాను యస్.వి.యు ఐ. అరుణకుమారి కి పిహెచ్.వి. డిగ్రీ ప్రదానం చేసింది. ఐ. అరుణకుమారి కి డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు ఆమెకు అభినందనలు తెలిపారు..

## నేడు సభాభవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

### డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

కడప, మేజర్‌న్యూస్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10.00 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

## కోటిరెడ్డి మహిళా కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

### ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం భాష




కడప మేజర్‌న్యూస్ : నగరంలోని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో స్వచ్ఛ్ ఆంధ్ర మరియు స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాషా తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ, కళాశాల ఉన్నత విద్య కమీషనర్ ఆదేశాల మేరకు కోటిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ,ఎన్ సి సి మరియు ఎక్స్ట్రా కరికులర్ ఆక్టివిటీస్ మరియు అన్ని డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో "స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఇందులో భాగంగా స్వచ్ఛత మీద అవగాహన కలిగిస్తూ,వివిధ స్వచ్ఛత కార్యక్రమాలు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు. ముందుగా స్వచ్ఛ ఆంధ్ర మరియు స్వర్ణాంధ్ర కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు కళాశాల నుండి నేక్ నామ్ కళాక్షేత్రం వరకు ర్యాలీని చేపట్టడం జరిగినది. తదనంతరము కళాశాలలో స్వచ్ఛతా కార్యక్రమాన్ని చేపట్టి శ్రమదానం చేయడం జరిగినది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ స్వచ్ఛత అనేది మానవాళి మనుగడకు మరియు మనోవికాసానికి,మన ఆరోగ్యానికి చాలా ముఖ్యమని తెలియజేశారు. స్వచ్ఛత ఉన్నచోట పాజిటివ్ ఎనర్జీ ఉంటుందని కావున మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన అవసరం బాధ్యత మన మీద ఉందని తెలియజేస్తూ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థుల చేత చేయించారు. కళాశాల ప్రిన్సిపల్ గారు కళాశాల ఆవరణలో చేయవలసిన స్వచ్ఛత కార్యక్రమాలను వివరించి, అధ్యాపక సిబ్బందిని మరియు విద్యార్థినీ విద్యార్థులను ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యలను చేసి శ్రమదానం చేయించడం జరిగినది. అధ్యాపకులు మరియు ఎన్ ఎస్ ఎస్ ,ఎన్ సి సి వాలంటీర్లు మరియు ఇతర విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్ర శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని కళాశాల ఆవరణంలోని చెత్తాచెదారాలను , పిచ్చి మొక్కలను తొలగించి, వ్యర్థాలను తీసివేసి కళాశాల ఆవరణాన్ని మరియు తరగతి గదులను పరిశుభ్రముగా చేశారు.

## ఆర్పిలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. విజయలక్ష్మి డిమాండ్




కడప, మేజర్‌న్యూస్ : మెప్మా ఆర్పి లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎస్టియు కార్యాలయంలో యూనియన్ అధ్యక్షురాలు సుజాత అధ్యక్షతన జరిగిన మెప్మా ఆర్పీల సమావేశంలో గుంటి వేణుగోపాల్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ .విజయలక్ష్మి మాట్లాడుతూ 2019లో ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు సంవత్సరాల కాల పరిమితి సర్కులర్ ను తక్షణం రద్దు చేయాలని మెప్మా ఆర్పి లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కూటమి నేతలు ఇచ్చిన హామీకి ప్రభుత్వం కట్టుబడి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఆర్పీల ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగించే విధంగా సి ఓ అధికారుల నుంచి బెదిరింపులు రాకుండా చూడాలని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు, సి ఓ ల నుండి వస్తున్న ఒత్తిడిలను బెదిరింపులను ఆపాలని డిమాండ్ చేశారు. ఆర్పీలను ప్రభుత్వ కార్యకలాపాల్లో మాత్రమే పాల్గొనే విధంగా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పెండింగ్ లో ఉన్న వేతనాలను తక్షణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేతనాలు పెంచాలని కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, వేతనాలు ఆర్పిల అకౌంట్లో జమ చేయాలి, సి.ఒ. నియామకాల్లో అర్హత కలిగిన ఆర్పీలకు సీ.వో పదవున్నది కల్పించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నగర అధ్యక్షులు పిచ్చినేని సుబ్బరాయుడు, యూనియన్ ఉపాధ్యక్షులు చంద్రకళ, క్రాంతి, కళావతి, వెంకటసుబ్బమ్మ, విజయలక్ష్మి, డి.చంద్ర కళ, ఎం పద్మావతి, విజయ్ కుమారి, అరుణ, రమాదేవి, రెడ్డమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అనాదలను ఆదరిస్తున్న ఆదరణ షెల్టర్

### స్వచ్ఛంద సంస్థలకు చేయూత నివ్వాలి - వసతి గృహాలకు నిధులు మంజూరు చేయాలి




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : నగరంలోని ఓల్డ్ రిమ్స్ లో ఉన్న ఆదరణ షెల్టర్ ఆనాథలు, అభాగ్యులు, నిరుపేదలు, నిరాశ్ర యులు, ఇంటినుండి గెంటివే యబడినవారి ఆదుకుంటూ ఆశ్రయం కల్పిస్తోంది, ఇతర ప్రాంతాల నుండి రోజు కూలి కొరకు వచ్చిన వారు, షార్ట్ టర్మ్ చదువు కొరకు వచ్చే విద్యార్థుల కొరకు సుప్రీం కోర్ట్ గైడ్లైన్స్ ప్రకారం భారత ప్రభుత్వం, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తం గా నిర్వహించే నిరాశ్రయుల వసతి గృహాలు కడప నగరం లో స్వచ్ఛంద సంస్థల ద్వారా నిర్వహించబ డుచున్నవి. ఓల్డ్ రిమ్స్ లో, ప్రకాష్ నగర్ లో, ఎర్రము క్కపల్లె లో ఉన్న నిరాశ్రయుల వసతి గృహాలు అయిదు సంవత్స రములు అయిపోయినది అని గత ప్రభుత్వం లో నిధులు నిలిపి వేసినారు. ప్రభుత్వం నుండి నిధులు లేకపోయినా ఆశ్రయం పొందుతున్నవారిని రోడ్ మీద వేయలేక స్వచ్ఛంద సంస్థలు దాతల సహాయంతో నిరాశ్రయుల వసతి గృహాలు నిర్వహిస్తున్నారు. కానీ ప్రతిరోజు దాతలు లేక స్వచ్ఛంద సంస్థలకు నిరాశ్రయుల వసతి గృహాలు నిర్వహణ భారం అవున్నది. నిరాశ్రయుల వసతి గృహాలు వసతి, భోజనం కల్పించుటయే కాక, ఇంటినుండి వసతి గృహాల్లో చేరిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారిని కుటుంబ సభ్యులతో కలిపేవారు, అనారోగ్యం తో వున్నవారిని ప్రభుత్వ రిమ్స్ హాస్పిటల్ లో చేర్చి వారు ఆరోగ్యం బాగుపడేందుకు కృషి చేసేవారు. రాత్రిపూట ఇంటినుండి పారిపోయి వచ్చిన మహిళలను పోలీస్ వారు నిరాశ్రయుల వసతి గృహాలలో చేర్చేవారు. ఈ స్వచ్ఛంద సంస్థలు కరోనా మహమ్మారి సమయం రెండు లాక్ డౌన్ లలో సోషల్ డిస్టెన్స్ పాటిస్తూ ప్రభుత్వ ఆదేశాలమేరకు తమవద్ద ఉన్న నిరాశ్రయులకు మూడు పూటలా ఆహారం అందిస్తూ, ఒక్క కరోనా మరణం కూడా జరగకుండా నిరాశ్రయులను కాపాడినారు. ఈ నిరాశ్రయుల వసతి గృహాలను జిల్లా ప్రభుత్వ అధికారులు జడ్జి లు, జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ ట్రైనీ, కలెక్టర్ ట్రైనీ, కమిషనర్లు, సందర్శించి స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న నిర్వహణ బాగుందని కితాబు కూడా ఇచ్చారు. ప్రసుత్తం సుప్రీం కోర్ట్ ఆదేశాల మేరకు నిరాశ్రయుల వసతి గృహాలు ప్రభుత్వం నిర్వహించాలని కూటమి ప్రభుత్వం కమిషనర్లకు ఆదేశాలు ఇచ్చినది. ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే, నిరాశ్రయులు ఈ గృహాలలో ఆదరణ పొందుతారు, రోడ్ లు, ఫుట్ పాత్ లపై ఆకలి మరణాలు వుండవు. రాబోయే ఎండాకాలం లో ఎంతోమంది అధిక ఉష్ణోగ్రత కు చనిపోయే పరిస్థితులు వున్నాయి. నిరాశ్రయుల ముసుగులో ఎన్నో అరాచక శక్తులు, దొంగలు ఫుట్ పాత్ లపై నివసించే అవకాశం ఉంటుంది. నిరాశ్రయుల వసతి గృహాలలో సి సి కెమెరాలు, రికార్డు లు మైంటైన్ చేస్తారు కాబట్టి అరాచక శక్తులు, దొంగలు బయట పడేందుకు అవకాశం వుంది. ఇది పోలీస్ వారికి, సమాజం లో ఎటువంటి చేటు జరగకుండా సహాయం గా ఈ ఆశ్రమాలు నిలుస్తున్నాయి.కావున ప్రభుత్వం ఇలాంటి అనాధాశ్రమాలను ఆదుకోవాల్సి అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.